



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 128 వెల : 4 బుధవారం 23 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## హిరోషిమాను సందర్శించిన
# తెలంగాణ బృందం

– పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్(రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతి యుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.




# కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**/శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాట కులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి

వివరాలు 2లో




# సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:**సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు,

వివరాలు 2లో

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో

వివరాలు 2లో

# తెలంగాణలో ముదురుతున్నా ఎండలు



వివరాలు 2లో

## కొందరు రేవంత్ సైన్యంలా
# పనిచేస్తున్నారు

- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయి స్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తు న్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపి వేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ–ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ధంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు

వివరాలు 2లో



# ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**/హైదరాబాద్, ఏప్రిల్ 22:** ప్రభుత్వ ఆలోచన లు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి

వివరాలు 2లో



వివరాలు 2లో

# ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

– జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

- మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**/హైదరాబాద్, ఏప్రిల్ 22:** హైదరా బాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబం ధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటి స్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి)

68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. ఎన్ని కకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్ల సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు

**● 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక**



హైదరాబాద్, ఏప్రిల్ 22: తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణో గ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ హెచ్చరించి ంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది.

## పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

హైదరాబాద్, ఏప్రిల్ 22: మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

(మొదటి పేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలిన డకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమా చారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతా లకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గందేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్య దర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయే షన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటిం గ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటీ సిఎం భట్టి విక్ర మార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది. ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

**● పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

/నిజామాబాద్,ఏప్రిల్22: నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

**● జమ్ముకశ్మీర్‌కు హెూంమంత్రి అమిత్ షా**



/శ్రీనగర్, ఏప్రిల్ 22: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇవాళ పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని అమిత్‌షాను ప్రధాని ఆదేశించారు. ఈ ఉగ్రదాడిపై అమిత్ షా స్పందిస్తూ.. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించిందన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించానని చెప్పారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం తాను శ్రీనగర్ వెళ్తున్నానిని

# భూమాత భద్రంగా..నేడు ఎర్త్ డే

ఈరోజు వరల్డ్ ఎర్త్ డే. మదర్ ఎర్త్‌ను పరిరక్షించాలని అందరికీ ఉంటుంది. అయితే వ్యక్తులుగా మనం ఏం చేయాలనే సందేహానికి సమాధానం ఉండదు.ఆ సందేహానికి సమాధానాలు వీళ్లంతా. లీలాలక్ష్మారెడ్డి రీ ఫారెస్టేషన్ ద్వారా గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఎదురైన గ్రీన్‌హౌస్ గ్యాసెస్ విడుదలను నియంత్రిస్తున్నారు. అంకారావు గ్లోబల్ క్లీనప్ కాన్సెప్ట్‌లో అడవులను కాపాడుతూ ప్లాస్టిక్ కారణంగా ఎదురయ్యే అనారోగ్యాల నుంచి వన్యపాణులను రక్షిస్తున్నారు.స్పందన ప్లాస్టిక్ వినియోగాన్ని నివారిస్తూ పవర్ వినియోగాన్ని తగ్గించడం, సస్టెయినబుల్ ఫ్యాషన్‌లో భాగంగా రీ యూజ్‌ని ప్రోత్సహిస్తూ కెరీర్‌ని పర్యావరణహితంగా మలుచుకున్నారు. చిన్నారి ఆరాధన సముద్రాల నుంచి ప్లాస్టిక్‌ని ఏరివేస్తూ సముద్రజీవుల సంరక్షణ కోసం పని చేస్తోంది. వీరంతా మన బతుకులు ఛిద్రం కాకుండా ఉండాలంటే భూమి భద్రంగా ఉండాలని చెబుతున్నారు భావి తరాలకు పరిశుభ్రమైన భూమిని అందించాలనే ప్రపంచ ఎర్త్‌డే లక్ష్యానికి మార్గదర్శనం చేస్తున్నారు.భూగోళాన్ని కాపాడుదాం గ్లోబల్ ఎర్త్ డే 2025... 'అవర్ పవర్, అవర్ ప్లానెట్' థీమ్‌తో మన ముందుకు వచ్చింది. 'మనకు రకరకాల శక్తి వనరులున్నాయి. భూమికి హాని కలిగించకుండా భవిష్యత్తును నడిపించే ఇంధనం పునరుత్పాదక శక్తి మాత్రమే' అనే అంశాన్ని ప్రతిబింబించే పోస్టర్ తయారైంది. నిజానికి ఎర్త్ డే అంటే ఎర్త్ యాక్షన్ డే. భూమిని పరిరక్షించుకోవడానికి మనుషులుగా మనమంతా కార్యాచరణ చేపట్టాల్సిన రోజు. ఏటా ఏప్రిల్ 22వ తేదీన ఎర్త్‌డేని జరుపుకుంటున్నాం. 55 ఐదేళ్ల కిందట 1970లో యూఎస్‌లో మొదలైన ఈ ఎర్త్ డే నిర్వహణ క్రమంగా విస్తరించింది. ప్రస్తుతం 193 దేశాలు భూమిని పరిరక్షించే బాధ్యతలో పాలుపంచుకుంటున్నాయి.ప్రతి రోజూ ఎర్త్ డే! సీజీఆర్ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్) ను పదిహేనేళ్ల కిందట ఎర్త్ డే రోజునేప్రారంభించాం. అప్పటి నుంచి 13 లక్షల మంది ఎర్త్ లీడర్స్‌ను తయారు చేశాం. యంగ్ ఎర్త్ లీడర్స్‌ప్రోగ్రామ్ నిర్వహించడంలో మా ఉద్దేశం... కొత్త తరాలకు బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవరచడమే. అలాగే ఈస్టర్న్ ఘాట్స్ కన్వర్జేషన్‌ను చేపట్టాం. ఎర్త్ డే అంటే ఏడాదికి ఒక రోజు మాట్లాడుకుని మరిచి పోవడం కాదు. ప్రతి రోజూ ఎర్త్ డేనే. పిల్లల పుట్టిన రోజు ఏడాదికి ఒక రోజు చేస్తాం.

మిగిలిన రోజుల్లో కూడా వాళ్లకు పోషకాహారం, అనారోగ్యం వస్తే వైద్యం చేయించడంతోపాటు వారి బాగోగులన్నీ చూసినట్లే ఇది కూడా. పిల్లల భవిష్యత్తు కోసం జీవితాలను అంకితం చేసే పేరెంట్స్‌కి కూడా వారి కోసం మంచి ఎన్విరాన్‌మెంట్‌ని అందించాలనే ధ్యాస ఉండడం లేదు. భూమిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఎవరికి వారు ఇది తమ ఒక్కరి బాధ్యత



కాదన్నట్లు ఉంటున్నారు. మనకున్నది ఒక భూమి– ఒక కుటుంబం– ఒక భవిష్యత్. ఇవి బాగుండాలంటే వ్యక్తులుగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. అప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన మదర్ ఎర్త్‌ని ఇవ్వగలుగుతాం.– కోరుపోల్ లీలా లక్ష్మారెడ్డి, ప్రెసిడెంట్, సీజీఆర్తొలకరి... మొక్కల పండగ! ప్రకృతికి మనం ఏమిస్తే అది మనకు తిరిగి దానినే ఇస్తుంది. మంచి చేస్తే మంచినందుకుంటాం. చెడు చేస్తే ఆ పర్యవసానాలను చవి చూస్తాం. వందల ఏళ్ల వెనక్కు వెళ్తే మన గ్రామాల్లో పండుగకో చెట్టు నాటే అలవాటుండేది. మొక్కను ప్రేమించడం, పూజించడం మన సంస్కృతి. ఆ కల్చర్‌ని విసిరిపారేశాం, తిరిగి అదే డైలీ రొటీన్‌ని అక్కున చేర్చుకోవాల్సిన అవసరం వచ్చింది. అందుకే కోటి విత్తన బంతుల ఉద్యమం చేపట్టి విజయవంతంగా పూర్తి చేశాను. తొలకరి చినుకులు పడగానే మొక్క నాటడాన్ని అలవాటు చేసుకోవాలి. తొలకరిని మొక్కల వసంతంగా వేడుక చేసుకోవాలి.– అంకారావు (జాజి) కొమ్మెర, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాఎకో వారియర్

సేవ్ ఓషన్ ఇనిషియేటివ్‌లో భాగంగా పదేళ్ల తారాగై ఆరాధన 11.30 గంటలు నీటి లోపల ఉండి 1200 కిలోల ప్లాస్టిక్‌ని ఒడ్డుకు చేర్చింది. చెన్నైకి చెందిన ఆరాధన 'ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆఫ్ డైవింగ్ ఇన్‌స్ట్రక్టర్స్' సర్టిఫికేట్ పొందిన స్కూబా డైవర్. ఐదేళ్ల వయసులో డైవింగ్ మొదలు పెట్టిన ఆరాధన ఇప్పటి వరకు 30 వేల కిలోల ప్లాస్టిక్‌ని వెలికి తీసి సముద్రానికి ఊపిరిపోసింది. భూమండలంలోని అన్ని సముద్రాల్లో కలిపి యాభై ట్రిలియన్‌ల ప్లాస్టిక్ ముక్కలు ఉంటాయని అంచనా. ఇది ఇలాగే కొనసాగితే తీరం కోతకు గురవడంతోపాటు సముద్రాలు విస్తరించే ప్రమాదం పొంచి ఉంది. అంతేకాదు, 700 రకాల సముద్రజీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది కూడా. 'ప్లాస్టిక్ బ్యాగ్ ఇస్తున్న ప్రతి చోటా క్లాత్ బ్యాగ్ కావాలని అడగండి. మొదట మీ ఇంటిని ప్లాస్టిక్ ఫ్రీగా మార్చుకోండి. ఆ తర్వాత మీరు నివసిస్తున్న వీధిని మార్చండి. ఆ తర్వాత సముద్రాన్ని ప్రక్షాళన చేయండి' అని ఆరాధన ప్రతి ఒక్కరినీ వేడుకుంటోంది.జెన్ జెడ్ ఎంటర్‌ప్రెన్యూర్ మేము మోడరన్ ఎనర్జీ మినిమమ్ థీమ్‌లో భాగమయ్యాం. పవర్ వినియోగాన్ని తగ్గించడానికి స్టోర్ కోసం గాలి వెలుతురు ధారాళంగా ప్రసరించే భవనాన్ని ఎంచుకున్నాం. పగలు లైట్, ఫ్యాన్ వేయాల్సిన అవసరమే ఉండదు. ప్లాస్టిక్ రహితంగా కూడా డిజైన్ చేశాం. క్యారీ బ్యాగ్‌ల విషయానికి వస్తే పేపర్ బ్యాగ్‌లు రీ యూజ్‌కి ఉపయోగపడడం లేదు. దాంతో నాన్‌ఓవన్ బ్యాగ్‌లు వాడుతున్నాం. సొసైటీలో ఎంత అవేర్‌నెస్ వచ్చిందంటే... మా కస్టమర్‌లు మా స్టోర్ వైపు నుంచే వెళ్లేటప్పుడు ఆ బ్యాగ్‌లను రీ యూజ్ కోసం తెచ్చిస్తున్నారు. ప్రైస్ ట్యాగ్‌కి దారం, నూలు, పేపర్‌లనే వాడుతాం. మంచినీటికి మాత్రం కొందరు కస్టమర్‌లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిళ్లనే అడుగుతున్నారు. ఇక మా దగ్గరకు వచ్చే క్లాత్ వేస్ట్‌ని రీ యూజ్ చేయడానికి రకరకాలుగా ఆలోచిస్తున్నాం, ఇంకా స్పష్టమైన రూపం రాలేదు. మా పార్టనర్స్ అనూష, అమృతలు కూడా ఎకో ఫ్రెండ్లీ లైఫ్ స్టయిల్‌ని గౌరవిస్తారు. కాబట్టి మా స్టోర్‌ని ఇలా యూనిక్‌గా తీసుకురాగలిగాం. ఒక మోడల్‌ని ఎవరో ఒకరు మొదలుపెడితే మిగిలిన వాళ్లు అందుకుంటారు. ఆ మొదటి అడుగు వేశాం– వి. స్పందన, కో ఫౌండర్, లావెండర్ లేన్ – హౌస్ ఆఫ్ ఫ్యాషనేడు ఎర్త్ డే ఉమెన్స్ సమ్మిట్ అంకారావు (జాజి) కొమ్మెర, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాఎకో 'ఎర్త్ డే ఉమెన్స్ సమ్మిట్–2025' ఈరోజు అమెరికాలోని డల్లాస్‌లో జరుగుతుంది. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి , సృజనాత్మక పరిష్కారాలకు ఈ సమ్మిట్ వేదిక కానుంది. 'నాయకత్వ స్థాయిలో మహిళలు ఉండడం వల్ల సమాజం, ఆర్థిక వ్యవస్థ, పర్యావ ణంలో మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి' అంటున్నారు గ్లోబల్ గ్రీన్ సిఇవో విలియం బ్రిడ్జ్. వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వ, వ్యాపార, పౌర సమాజ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు.

**హనుమకొండ జిల్లా.** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 01, 02, 03,14, 43 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 13లక్షల 99 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పంపిణీ చేశారు..అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుత పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు....సిఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు...అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5






లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు..వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమంలో 01, 02, 03, 14, 43, డివిజన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

# భూ భారతి చట్టంతో రైతుకు మేలు.

**ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు. సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాం. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా.** గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా




ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## హై టెన్షన్ నడుమ ములుగు జిల్లా కర్రేగుట్ట



**ములుగు జిల్లా వెంకటాపురం** మండలంలోని తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులు కర్రిగుట్టల వద్ద పోలీస్ లకు మావోయిస్టులకు మధ్య జరుగుతున్న ఎదురుకాల్పులు.. భారీగా మోహరించిన పోలీస్ లు తుపాకుల మోతతో దద్దరిల్లిన అటవీ ప్రాంతం ఇంకా కొనసాగుతున్న కాల్పులు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి భారీగా మోహరించి పోలీస్ బలగాలు .. సుమారు 2000 మందితో పోలీస్ బలగాల కర్రె గుట్టలను చుట్టుముట్టారు. పది ల్యాండ్ మైన్ బాంబు స్క్వాడ్ లతో గాలింపు...

## మహేష్ బాబుకు ఈడీ నోటీసులు




**హైదరాబాద్** ఏప్రిల్ 27 న విచారణకు హాజరు కావాలని ఆదేశంహైదరాబాద్ రియల్ ఎస్టేట్ సంస్థలైన సురానా డెవలపర్స్, సాయి సూర్య డెవలపర్స్ పై జరిగిన ఈడీ రైడ్స్ లో ఆధారాలను సేకరించిన అధికారులు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కంపెనీలకు చేసిన వాణిజ్య ప్రకటనలకు మహేష్ బాబు రూ.5.9 కోట్లు పారితోషికంగా తీసుకున్నట్టు ఆరోపిస్తున్న ఈడీ అధికారులుఅందులో రూ.2.5 కోట్లు మనీ లాండరింగ్ ద్వారా అక్రమ పద్ధతిలో తీసుకున్నట్టు ఈడీ అధికారులకు ఆధారాలు లభించాయి మహేష్ బాబు చేసిన ప్రకటనలను చూసి, ఈ రియల్ ఎస్టేట్ సంస్థలో అక్రమాలు జరుగుతున్నాయి అని తెలియక అనేకమంది పెట్టుబడులు పెట్టారని ఈడీ అధికారులు పేర్కొన్నారు రియల్ ఎస్టేట్ సంస్థల అక్రమాలలో ఎలాంటి భాగస్వామ్యం లేనప్పటికీ, డబ్బును అక్రమమైన పద్ధతిలో స్వీకరించినందుకు మహేష్ బాబుకు నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు

## కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట,





**హనుమకొండ జిల్లా** హసన్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా ఉండి రోడ్డు ప్రమాదంలో చాలా మంది మరణిస్తున్నారనీ స్థానికుల అభ్యర్థన మేరకు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు సంబంధిత అధికారులతో వివరాలు తెప్పించుకొని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి మరియు సంబంధిత రోడ్డు భవనాలు శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు తక్షణమే 2 కోట్ల నిధులు కేటాయించగా నేడు ప్రత్యక్షంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు మరియు నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు...హనుమకొండ – కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట, పాత సినిమా టాకీస్, కట్టకోత మిషన్, పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్లు లేకపోవడమే ప్రమాదాల కారణమని ఎమ్మెల్యే నాగరాజు గారు దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టి 2 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేయడంతో స్థానిక ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే నాగరాజు గారికి నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు....గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు....ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు....

## కళ్యాణ బ్రహ్మోత్సవాలకు(జాతర) వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి





**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**మంగపేట మండలం. ములుగు జిల్లా.** శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామికళ్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.మంగళవారం మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుధ్యం, త్రాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. దర్శనం కోసం క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం మంత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో ఈఓ, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చెట్లను నాటుదాం - భూమిని పరిరక్షించుకుందాం

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ




**వరంగల్ జిల్లా** భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించకుండా ఉందాం, అందుకోసం చెట్లను నాటండి అని కోరారు. భూమి పరిరక్షణ పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. జీవి మనుగడకు భూమి, గాలి, నీరు ఎంతో అవసరం, ఇవి లోపించినపుడు జీవితం అస్తవ్యస్తమవుతుంది అని తెలిపారు. రోజురోజుకూ భూగోళంపై హరితధనం తగ్గిపోవడం, కొన్ని రకాల జీవరాశులు నశించి పోవడం వల్ల భూతాపం పెరుగుతూ వస్తుంది. భూతాపం పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది అని తెలిపారు. చెట్లను నాటడం, ప్లాస్టిక్ వాడకపోవడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని నీటి వృధాను అరికట్టడం ద్వారా కొంతమేరకైనా భూమిని రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తులు, ఉమ్మడి జిల్లాల న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో



హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఏ.ప్రదీప్, క్షమా దేశ్ పాండే, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్, పులి.సత్యనారాయణ మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్.

# భూమి పరిరక్షణపై అవగాహన అవసరం: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

### ఏప్రిల్ 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-1970లో మొదలైన ఆధునిక పర్యావరణ విప్లవం పురస్కరించుకొని ఏప్రిల్ 22న వరల్డ్ ఎర్త్ డే ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుతున్నారు. ప్రజల్లో అవగాహన కలిగించటమే దీని ముఖ్య ఉద్దేశం అని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మంగళవారం పేర్కొన్నారు. సమస్త జీవకోటి భారాన్ని మోసేది ఈ పుడమి తల్లి అని అన్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే అయినా ఓవైపు కాలుష్యం పెరుగుతున్న అవేమి పట్టించుకోకుండా మనిషి తన అవసరాల కోసం ఇష్టం వచ్చినట్లుగా సహజ వనరులను తగ్గించి ఇప్పుడు ప్రాణవాయువు కోసం పరితపిస్తున్నాం. పంచభూతాలు కాలుష్యంలో చిక్కుకున్నాయి, మానవ ఆరోగ్యం పై పర్యావరణ క్షీణత యొక్క ప్రభావాలు గురించి అవగాహన పెంచుకుంటూ భూమాతను కాపాడుతూ ప్రకృతిలో శాంతిని నేలకొల్పటం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా శాంసన్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మన భూగోళాన్ని కాపాడుకోవటం కోసం చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల వాడకం తగ్గించాలి, అనవసర విద్యుత్ వాడకాన్ని తగ్గించాలి, అడవులను నాశనం చేయకుండా చెట్లను పెంచాలి, మహా రుక్షాలను కాపాడుకోవాలి, భూమికి హాని చేసే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలి, పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తులను ఉపయోగించుకోవాలి. ఇంటి పరిసరాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. సాధ్యమైనంత వరకు రీసైక్లింగ్ కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించాలి, ట్యాపు లీకేజీలు, బ్రష్, స్నానం, వంట, గార్డెనింగ్ వంటి పనుల్లో అవసరానికి మించి నీటిని వినియోగించకూడదని ఆయన పేర్కొన్నారు.

# ఎంపీ కేసినేని నాని అసత్య ఆరోపణలు ఖండించిన గడ్డి కృష్ణారెడ్డి




**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏ.కొండూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై మాజీ ఎంపీ కేసినేని నాని అసత్య ఆరోపణలు చేశాడనీ దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని గడ్డి కృష్ణారెడ్డి అన్నారు,మా ఎంపీ కేశినేని చిన్నిపై తప్పుడు ఆరోపణలు చేసిన కేశినేని నాని నువ్వు వెంటనే క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేసిన గడ్డి కృష్ణారెడి ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారనీ,అధికారంలో లేనప్పుడే ఎన్నో హెల్త్ క్యాంపులు,అన్న క్యాంటీన్లు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకున్నారనీ అలాంటి ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)పై ఇలా అసత్య ఆరోపణలు చేయడం నువ్వు మానుకోవాలి అంటూ కేశినేని నానిపై మండిపడ్డారు,ముఖ్యంగా మా ఏ.కొండూరు మండలంలో కిడ్నీవ్యాధులతో ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకుపోవడంతో,అప్పుడు అధికారంలో లేకపోయినా ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)ప్రతి ఒక్క కిడ్నీ బాధితులకు 10 వేల రూపాయలు డబ్బులు,మందులు పంపిణీ చేసి మా మండలంలో ఉన్న ప్రతి ఒక్క కిడ్నీబాధిత కుటుంబాలను అండగా నిలబడి అలాంటి వారిపై దుష్ప్రచారం చేయటం అవివేకమని అలాంటి గొప్ప మనసున్న కేశినేని చిన్ని పై తప్పుడు ఆరోపణలు చేయడం పద్ధతి కాదు అని ఏ ఆధారాలు లేకుండా ఎంపీ గారిపై ఇలా తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము-గడ్డి కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తపరిచారు.

# ఎంఎల్ఏ కొలికిపూడి శ్రీనివాసరావు కి విస్సన్నపేటలో బ్రహ్మరథం పట్టిన బిజెఆర్ నగర్ యువకులు.

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్** ఈ రోజు విసన్నపేట మండలములో విసన్నపేట గ్రామములోనిల నగర్ కాలనీ లో పర్యటించిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారు. నగర్ లో పర్యటిస్తూ స్థానికంగా అక్కడ వున్న సమస్యలు ఏమేం ఉన్నాయి అని అడుగుతూ అక్కడ వున్న డ్రైనేజ్ సమస్య గురించి కాలనీ మొత్తం తిరిగి సమస్యను శానిటరీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది ఈ సందర్భంగా %డీ.జీ.=%. నగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంను సందర్శించి అక్కడ వసతులు ఎలా ఉన్నాయి,పిల్లలకు భోజనం,పాలు అన్ని అందుతున్నాయా అని అంగన్వాడీ టీచర్ను అడిగి తెలుసుకుంటూ పిల్లలతో కాసేపు ఆప్యాయంగా వారితో కూర్చొని మాట్లాడటం జరిగినది తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సమస్యలు పరిశీలించడానికి విస్సన్నపేట వచ్చిన సందర్భంగా ఆత్మీయ సమావేశంలో బీజేఆర్ నగర్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల



తిరువూరు నియోజకవర్గం చరిత్రలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా మా వద్దకు వచ్చి మా సమస్యలను తెలుసుకోలేదు అని అలాంటిది ఈ రోజు మా గురించి మా పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారు మాత్రమే అని ఇలా ప్రజల కోసం పాటుపడే నాయకుడు నియోజకవర్గంకీ ఎమ్మెల్యేగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని బీజేఆర్ నగర్ ప్రజలు, నాయకులు జయహెూ శ్రీనన్న అనే నినాదాలలో ప్రతిధ్వనించేలా తమ హర్షం వ్యక్తం చేశారు.

# కాప్రాలో ఘనంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఉప్పల్, ఏప్రిల్ 22(న్యూస్ 9):** కాప్రాలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. నూతన ధర్మకర్తలు మరియు ఈవో కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, వేదపారాయణం మరియు శ్రీ లక్ష్మి సుదర్శన హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్ల కళ్యాణోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మండల తహసీల్దార్ పి.సుచరిత, కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఏఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్



అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి, పి. బాబురావు, జి. సత్యనారాయణ, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, పి.వినోద్ కుమార్, ఆలయ క్లర్క్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేసిన కేశినేని నాని



### ఐటీడీపీ అధ్యక్షులు నరసారెడ్డి ఉప్పేల

**విస్సన్నపేట : న్యూస్-9 (ప్రతినిధి కమలాకర్)** ఫేస్ బుక్ ఆధారంగా అసత్య ఆరోపణలు మానుకోవాలని కేశినేని నాని చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని ఒక్క మాటలో సమాధానంగా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలేసి పాలిచ్చిన తల్లి రొమ్ముగుద్దె నైజం ఉన్న కేశినేని నాని అనే నువ్వు వేరే పార్టీ పంచన చేరీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీని నాశనం చేయాలని కుతంత్రాలు చేస్తున్నారంటే నీ నీచ ఆలోచన దురదృష్టం కరం అని ప్రజలు తెలుసుకున్నారు ఇదే సమయంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పార్టీ కష్టా కాలంలో కూడా సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేసి మెడికల్ క్యాంపులు,జాబ్ మేళాలు మరియు వికసిత్ పంచాయతీ మిషన్ ద్వారా గ్రామాభివృద్ధికి ప్రణాళికలు వేసుకుంటూ ప్రజల మన్ననలు పొంది, విజయవాడ పార్లమెంట్ చరిత్రలో అత్యధిక మెజారిటీతో 2,80,000 ఓట్లు మెజారిటీతో గెలిచిన సమర్థుడు కేశినేని శివనాథ్(చిన్ని) ఇప్పుడు కదా నీ నిజ స్వరూపం ప్రజలకు తెలుస్తుంది,నీ నిరాధార ఆరోపణలు ఏంటి అనేది స్పష్టంగా ప్రజలకి అర్ధం అవుతుంది వైజాగ్‌లో జరిగిన భూ వ్యవహారాన్ని, విజయవాడ ఎంపీ చిన్ని పై మోపటంలో అర్ధం ఉందా అని సూటిగా ప్రశ్నిస్తున్నా,ఈ ఆరోపణల వెనుక ఉన్నది వ్యక్తిగత ద్వేషం తప్ప వాస్తవం ఏమి కాదు అనేది జగమెరిగిన సత్యం.ఏ పెట్టుబడి,భూ కేటాయింపు అయినా సరే మంత్రివర్గ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన విషయాలు అని తెలుసుకునే సామర్థ్యం కూడా నీకు లేనందుకు సిగ్గు పడాలి ప్రజల నిజం తెలియాలి నువ్వు చేసిన ఈ ఆరోపణలన్నీ సాక్షి పత్రికలో వచ్చిన అసత్య కథనాలను మళ్లీ ఎత్తి చూపడం అవివేకం అని అర్థం చేసుకున్నారు ప్రజలు, ప్రధాని మోదీ, సియం చంద్రబాబు,మంత్రి లోకేష్ ల నీవు చేసిన చేస్తున్న విష ప్రచారన్ని ప్రజలు నమ్మేలా మొసలి కన్నీరు కార్చే నాటకంగా నీ రెండవ రూపానికి కుట్ర రాజకీయాలకు ప్రతీకగా అక్షర సత్యం అని తెలుస్తుంది.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తరుపున విజ్ఞప్తి ఏమిటి అంటే ఇది జగన్ ఆడే ఆఆ..20 మ్యాచ్ కాదు,కూటమి ప్రభుత్వంలో ఇక్కడ న్యాయం మాట్లాడుతుంది, అసత్య ఆరోపణలు చేస్తే చట్టం అనేది తన పని తాను చేస్తూ నీవు చేసిన నిరాధార ఆరోపణలు ప్రభుత్వ స్థాయిలోనే అన్నీ ఖండించబడతాయి, నీకు వెనుక ఉన్న ఒత్తిళ్ళు మీ బాధలు మేము అర్థం చేసుకుంటున్నాం,కానీ సొంత తమ్ముడిపై పగబట్టి మీకు రాజకీయ గండం తెచ్చుకొనే ప్రయత్నం చేయకండి,సత్యం ఎప్పటికీ నిలుస్తుంది. విజయవాడ పార్లమెంట్ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోవడం మానేయండి ప్రజలు గమనిస్తున్నారు. కేశినేని శివనాథ్(చిన్ని) ప్రజా బలం ఉంది అని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది అని ఐటీడీపీ తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు నర్సారెడ్డి ఉప్పేల అన్నారు.

# మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ** లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గారు ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితు లయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.





# విద్యా హక్కు చట్టం అమలు కై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**ఉప్పల్, ఏప్రిల్ 22(న్యూస్ 9):** విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని సెయింట్ ఆన్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తున్న విద్యాధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాల ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. డబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తామనడం సరికాదని, విద్యాహక్కు చట్టం అమలు చేస్తే పేద విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వారు అన్నారు. పాఠశాల యాజమాన్యం డబ్బులకే ప్రాధాన్యత ఇస్తోందని, రాయితీ అడిగితే సంఘ ప్రతినిధులను అవమానించారని ఆరోపించారు. మిషనరీ సంస్థ అయినప్పటికీ సేవా దృక్పథంతో వ్యవహరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇండస్ట్రియల్ జోన్‌లో పాఠశాల ఏర్పాటు చేశారని, అనుమతులు ఇచ్చే విషయంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధర్మేంద్ర, సత్య ప్రసాద్ విమర్శించారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఏఐవైఎఫ్నాయకులుపాల్గొన్నా

# పార్టీ మీటింగ్ కి డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





### గ్రానైట్ క్వారీ యజమాని మీ కట్ట మనోజ్ రెడ్డి ని బండబూతులు తిడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

**వంగపెల్లి** అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రైనేట్ వారి యజమాని బెదిరింపులకు గురిచేసి 25 లక్షల రూపాయలు తీసుకోగా మళ్లీ గత రెండు రోజుల క్రితం పాడి కౌశిక్ రెడ్డి మరల ఫోన్ చేసి నా హుజురాబాద్ నియోజకవర్గం లోని వంగపెల్లి గ్రామంలో నీ క్వారీ నడవాలంటే 50 లక్షలు రూ.. తీసుకొని రావాలని బండ బూతులు తిడుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తూ చంపుతానని బెదిరిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక ఎమ్మెల్యే అయ్యుండి ఇలాంటి నీచమైన పని చేయడానికి నీకు సిగ్గు అనిపిస్తే లేదా అన్నారు క్వారీ యజమాని కట్ట మనోజ్ రెడ్డి భయభ్రాంతులకు గురిచేస్తూ మీ బిఆర్ఎస్ రజవోత్సవ సభ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు ఆశ్రయించగా వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని సూచించడంతో గ్రానైట్ యజమాని కట్ట మనోజ్ రెడ్డి వారి సతీమణితో వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ గారు పలు సెక్షన్ల కింద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద కేసులు పెట్టడం జరిగింది...క్వారీ యజమాని కట్ట మనోజ్ రెడ్డి మరియు వారి సతీమణి మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి తో మా కుటుంబానికి ప్రాణహాని ఉంది అని దయచేసి మాకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుంచి రక్షణ కల్పిస్తూ అతని మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు....

# విస్సన్నపేట గ్రామపంచాయతీ ఇన్చార్జ్ ఈవో గా దద్దనాల స్వాతి

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విసన్నపేట గ్రామపంచాయతీ ఈవో కే హరికృష్ణ కుమార్ అనారోగ్య కారణాలతో సెలవులో ఉండటంతో స్వాతి విధులలో చేరారు, ప్రస్తుతం ఈమె విస్సన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ నర్సాపురం గ్రామ పంచాయతీ గ్రేడ్ 3 కార్యదర్శిగా పదోన్నతి పొంది నరసాపురం బదిలీ అయ్యారు ప్రస్తుతం దద్దనాల స్వాతి విస్సన్నపేట గ్రామ పంచాయతీ ఇంచార్జి ఈఓ గా వ్యవహరించనున్నారు.



# త్వరలో అమీన్ పూర్ లో నవోదయ స్కూల్

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన
- ఐదు ఎకరాల్లో మినీ స్టేడియం పనులు
- అమీన్ పూర్ 993 సర్వే నంబర్ లో విద్యాసంస్థల ఏర్పాటు
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్ :** పటాన్ చెరు నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో నవోదయ విద్యాలయం మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి నివేదిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గోశాల సమీపంలో గల ప్రభుత్వ సర్వే నంబర్ 993లో విద్యాసంస్థల ఏర్పాటు కోసం స్థానిక అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాన్ని అమీన్ పూర్ లో ఏర్పాటు చేసేందుకు కోసం ప్రభుత్వ స్థలాల వివరాలను పంపాలని ఇప్పటికే సంబంధించిన అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సైతం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. నవోదయ విద్యాలయం కోసం 20 ఎకరాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 20 ఎకరాలు, మినీ స్టేడియం కోసం 5 ఎకరాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలు ఏర్పాటు అయితే నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మినీ స్టేడియం పనులను సైతం అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ వెంకటస్వామి, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, గోపాల్, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకుడు మరియదాసు మత్తేకు పీహెచ్ డీ



**పటాన్ చెరు :** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ మరియదాసు మత్తే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టాను పొందారు. కాకినాడలోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం దీనిని ప్రదానం చేసింది. 'కన్వల్యూషనల్ న్యూరల్ నెట్ వర్క్ లను ఉపయోగించి ఈఈజీ సిగ్నల్ లలో ఆర్టిఫ్యాక్ట్ తొలగించే పద్ధతుల అమలు' అనే అంశంపై మరియదాసు పరిశోధన చేసి, సిద్ధాంత వ్యాసం సమర్పించారు. విజయవాడలోని వీ.ఆర్.సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పద్మజ, జేఎన్ టీయూ కాకినాడ (అటానమస్) విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ బీ.టీ.కృష్ణల మార్గదర్శనంలో ఈ పరిశోధన జరిగింది. ఎలక్ట్రోఎన్సెఫలోగ్రఫీ (ఈఈజీ) అనేది న్యూరోసైన్స్ లో ఒక ముఖ్యమైన సాధనం. ఇది మెదడు కార్యకలాపాలను నమోదు చేయడానికి, నాడీ సంబంధిత రుగ్మతలను నిర్ధారించడానికి, చికిత్స చేయడంతో సహాయ పడుతుంది. మరియదాసు పరిశోధన ఈఈజీ సిగ్నల్స్ నుంచి ఆర్టిఫ్యాక్ట్ ను స్వయంచాలకంగా తొలగించడానికి అత్యాధునిక లోతైన విధానాన్ని అందిస్తుంది. ఇది నాడీ సంబంధిత అంచనాల ఖచ్చితత్వాన్ని పెంచడానికి ఒక ముఖ్యమైన దశ. గీతం మ్యాట్ ల్యాబ్ లోని అత్యాధునిక పరికరాలను ఉపయోగించి మరియదాసు చేపట్టిన ఈ పరిశోధనాంశాలు నాలుగు ప్రసిద్ధ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. మరియదాసు పీహెచ్.డీ పట్టాను సాధించి, ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నందుకు గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ రంగానికి మరియదాసు చేసిన సేవలను ప్రశంసించినట్టు పేర్కొన్నారు.

# కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మందపురం అనన్య

- సన్మానించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**రామచంద్రాపురం :** తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన మందపురం అనన్య కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. గత సంవత్సరం డిసెంబర్ 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. అందుకుగాను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అనన్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని కలెక్టర్ సూచించారు.

# ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే...

ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి...



**కరీంనగర్ :** హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించబడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరంఉందన్నారు., హిందూ ధర్మం ,సంస్కృతి,సంప్రదాయాలను అందించకుండా,ఆస్తులను సంపాదించటంలో,వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి ఎ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్యనారాయణ లతో పాటు65 మందిపురప్రముఖులుపాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాయల్ విద్యార్థుల అద్భుత విజయం







**సంగారెడ్డి :** ఇంటర్మీడియట్ విడుదలైన ఫలితాలలో రాయల్ జూనియర్ కాలేజ్ చాలా సంగారెడ్డి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని రాయల్ కళాశాల ప్రిన్సిపల్ కృప నిధి అన్నారు. ఎంపీసీలో 470 మార్కులకు గాను 467 మార్కులతో వాహిని, 467 బిల్ కిస్ ఫాతిమా, 467 రీత జఫీ రా, 466అంకిత,466అభినయ బైపీసీలో బీబీ సారా 437, అదినా మహావీన్ 436, మరియమ్ హుదా 436, ఫరహానా భాను 435 మార్కులతో మొదటి ర్యాంకులు సాధించారన్నారు. వీటితోపాటు మరికొందరికి జిల్లా స్థాయిలో ప్రతిభ సాధించాలన్నారు. ఫలితాలు సాధించిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాయల్ కళాశాల జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం విద్యార్థులు మంచి ఫలితాలను అందజేయడం సంతోషం అన్నారు.

## కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి గారిని గౌరవ పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు.



**న్యూఢిల్లీ.** ఎస్సీ వర్గీకరణ సాధించిన అనంతరం అలాగే పద్మశ్రీ పురస్కారం పొందిన తర్వాత న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి గారిని కలిసి ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చడానికి ఎంతో అండదండలు అందించినందుకు గానూ అధినేత శ్రీ మంద కృష్ణ మాదిగ గారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గారికి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి మంద కృష్ణ మాదిగ గారు సత్కరించారు .మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

# కార్మిక రాజ్య స్థాపన కోసం కామ్రేడ్ లెనిన్ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి



**ఖిల్లా వరంగల్.** దేశంలోని పెట్టుబడి దారి, సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజలంతా ఐక్యమై కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి పిలుపునిచ్చారు. మంగళవారం ఖిలా వరంగల్ కేంద్రంలోని పెట్రోల్ పంప్ సెంటర్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యన్ విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 155 వ జయంతి, సిపిఐ (ఎం.ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైదం పాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వర్గాల దోపిడికి కొమ్ముకాస్తూ, పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలు, ఆర్థిక రాయితీలు కల్పిస్తూ, అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు.ప్రజలంతా లెనిన్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించి కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అంకూష్, కట్కూరి చిన్నస్వామి, రమేష్, మియాపురం రమేష్, పాల్గొన్నారు

# సోషల్ మీడియా, ఏఐ పై అప్రమత్తంగా ఉండాలి

- త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు
- అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాదు:** మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని , అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారంఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదు

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, పైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు.

# కార్పొరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

**విజయవాడ,ఏప్రిల్22:** ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎట్టకేలకు లేడి అఘోరి అరెస్ట్ ఎక్కడ పట్టుకున్నారంటే



**ఉత్తరప్రదేశ్** :తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అఘోరి-వర్షిణి ఉదంతం కీలక మలుపు తిరిగింది. అఘోరి మొదటి భార్యగా చెప్పుకుంటున్న రాధిక ఫిర్యాదు ఆధారంగా తెలంగాణ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో లేడి అఘోరిని అరెస్ట్ చేశారు. అఘోరితో పాటు అతడిని పెళ్లి చేసుకున్న శ్రీ వర్షిణిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరినీ ప్రస్తుతం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం.గత కొంతకాలంగా అఘోరి, బి.టెక్ విద్యార్థిని వర్షిణి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. వీరిద్దరి సంబంధంపై పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో, రాధిక అనే మహిళ తాను అఘోరి మొదటి భార్యనంటూ తెరపైకి వచ్చారు. అఘోరి తనను మోసం చేశారని ఆరోపిస్తూ మోకిలా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా, అఘోరి - వర్షిణి ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లు గుర్తించిన తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. స్థానిక పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. రాధిక ఫిర్యాదుతో పాటు, అఘోరిపై వచ్చిన ఇతర ఆరోపణలు, ముఖ్యంగా ఒక మహిళా నిర్మాత వద్ద డబ్బు తీసుకుని మోసం చేశారన్న ఫిర్యాదుపైనా పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.అఘోరి అసలు పేరు శ్రీనివాస్ అని, అతడి అఘోరి వేషధారణపై కూడా అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. అఘోరి అఖారా కూడా ఇతడిని అఘోరిగా గుర్తించలేదని వార్తలు వచ్చాయి. మరోవైపు, వర్షిణి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెను అఘోరి మోసం చేశాడని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ప్రస్తుతం అరెస్టయిన అఘోరి - వర్షిణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చే ప్రక్రియ జరుగుతోంది. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత వారిని పోలీసులు విచారించే అవకాశం ఉంది. ఈ అరెస్టుతో అఘోరి-వర్షిణి వ్యవహారంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. ఈ కేసు తెలుగు రాష్ట్రాల్లో ఇంకా ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో వేచి చూడాలి.

## బంగారం ఊపిరి తీసుకునే గ్యాప్ కూడా ఇవ్వట్లేదుగా



**హైదరాబాద్** :బంగారం కొనుగోలు దారులు బెంబేలెత్తిపోతున్నారు. లైవ్ మార్కెట్లో బంగారం ధరలు నిమిష నిమిషానికి మారుతూ సామాన్యుడికి షాక్ ఇస్తున్నాయి. హైదరా బాద్‌లో ఈ రోజు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షను తాకిందని ఊపిరి పీల్చుకునేలోపే, గంట వ్యవధిలోనే మళ్లీ భారీగా పెరిగింది. ఇవాళ ఒక్కరోజే ఏకంగా రూ. 3 వేలు పెరిగి.. ప్రస్తుతం బంగారం ధర రూ. 1,01,350కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా రూ. 2,750 పెరిగి రూ. 92,900కు చేరుకుంది. ఈ పెరుగుదల సామాన్యుడికి బంగారం కొనుగోలు చేయాలన్నఆశలను దూరం చేస్తుంది.బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడానికి అంతర్జాతీయంగా నెలకొన్ని ఆర్థిక పరిస్థితులు ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా డాలర్ బలహీనపడటం, ద్రవ్యోల్బణం పెరుగుదల, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వంటి అంశాలు పసిడి ధరలను అమాంతం పెంచేస్తున్నాయి. అంతే కాకుండా బంగారం ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా పరిగణించడం వల్ల కూడా డిమాండ్ పెరుగుతోంది.హైదరాబాద్‌లో బంగారం ధరలు దేశంలోని ఇతర నగరాల కంటే కొంచెం భిన్నంగా ఉండవచ్చు. రవాణా ఖర్చులు, స్థానిక పన్నులు వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. అయితే అంతర్జాతీయ ట్రెండ్‌కు అనుగుణంగా ఇక్కడ కూడా ధరలు భారీగా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.బంగారం ధరలు ఇలా పెరుగుతూ పోతే సామాన్యులకు బంగారం కొనడం కలగానే మిగిలిపోతుంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల కోసం బంగారం కొనాలనుకునే మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా కష్టతరంగా మారుతంది. భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాబట్టి, బంగారం కొనాలనుకునే వారు వేచి చూడడం కంటే ఉన్న ధరలకే కొనుగోలు చేయడం మంచిదని కొందరు సూచిస్తున్నారు.

## కిరికిరి లేదు.. కలిసిపోయారు గోదావరి నేతలంతే



**గోదావరి:**పశ్చిమ గోదావరి జిల్లా పాలిటిక్స్ చాలా డిఫరెంట్. కక్ష పూరిత రాజకీయాలు.. కిరికిరి రాజకీయాలు ఇక్కడి నాయకులకు తెలియవు. అంతా సర్దుకుపోవడమే. ఇప్పుడు కూడా రాజకీయాలను అలానే సాగిస్తున్నారు. గతంలో వైసీపీ నేతలు ఇప్పుడు టీడీపీ నేతలు సేమ్ టు సేమ్ పాలిటిక్స్ చేస్తున్నారు. జిల్లా పరిధిలోని భీమవరంలో ఆక్వా, చేపల చెరువులకు ప్రసిద్ధి. ఎవరు అధికారంలో ఉంటే.. ఆ పార్టీ హవా ఇక్కడ సాగుతుంది.గతంలో వైసీపీ నేతలు ఎక్కడపడితే అక్కడ చెరువు తవ్వేశారు. చివరకు జనావాసాలను కూడా ఆక్రమించారు. అయితే.. అప్పట్లో దీనిని రాజకీయం చేయాల్సిన టీడీపీ నాయకులు వారితో సర్దుకుపోయారన్న విమర్శలు వచ్చాయి. చివరకు ప్రజల్లో ఆగ్రహం, ఆవేదన రెండూ వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటివి వెలుగు చూశాయి. ఇక, ఇప్పుడు టీడీపీ నేతల తీరు కూడా ఇలానే ఉంది. జిల్లాలో పలు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారు.కొన్నిచోట్ల అసలు అనుమతి లేకుండా తవ్వేస్తున్నారు. వీటిపై ప్రత్యర్థి పార్టీ వైసీపీ నాయకులు మౌనంగా ఉంటారు. దీంతో స్థానిక ప్రజలు, రైతులు ఆందోళనకు దిగి రోడ్డెక్కిన సందర్భాలే కనిపిస్తున్నాయి.ఇక, అధికారులు కూడా ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలకడం షరా మామూలే. మత్స్యశాఖలో కొందరు ఎఫ్‌డీవోలు, క్షేత్రస్థాయిలో వీఆర్వోలు నేతలకు వంతపాడుతున్నారనేది ఇక్కడి టాక్ కాళ్ల,పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఈ తరహా తవ్వకాలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఆక్వా చెరువ ులు తవ్వాలంటే తగిన అనుమతులు పొందడంతో పాటు జలవనరులు, నివాసాలలకు నిర్ణీ త దూరం పాటించాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో ఇవేమీ అమలు కావడం లేదు. అయినా.. ఎవరూ ఏమీ పట్టించుకోరు. అంతా కలిసి పోవడమే.. కిరికిరి లేని ప్రత్యేక సాగుతాయి.

## విశాఖ తిరుపతితో పాటు ఆ ప్రత్యేకరైలు పొడిగింపు



**విశాఖ:**రైలు ప్రయాణికులకు శుభవార్త చెప్పింది దక్షిణ మధ్య రైల్వే. రైలు ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయడానికి వీలుగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా వేసవిని దృష్టిలో పెట్టుకొని మరొక నిర్ణయం తీసుకుంది. వేసవి రద్దీ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది.పలు ప్రత్యేక రైలు సర్వీసులను పొడిగించిన దక్షిణ మధ్య రైల్వేఇప్పటికే వేసవిలో ప్రజల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్ల సర్వీసులను పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. విశాఖ తిరుపతి, భువనేశ్వర్ యశ్వంతపూర్ మధ్య నడుస్తున్న రైళ్ల సర్వీసులను పొడిగిస్తున్నట్టు రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది.విశాఖ తిరుపతి మధ్య నడిచే 08583 రైలు ప్రతి సోమవారం నడుస్తుంది. దీని గడువును మే 5వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. మరోవైపు తిరుగు ప్రయాణంలో 08584 రైలు ప్రతి మంగళవారం నడుస్తుంది. ఈ రైలును జూలై ఒకటవ తేదీ వరకు పొడిగించినట్టు తెలిపింది.

ఏపీలో ఈ ప్రాంతాలలో రైలు ప్రయాణికులకు శుభవార్తఇక ఈ రైలును పొడిగించడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల ,ఒంగోలు, నెల్లూరు, శ్రీకాళహస్తి రేణిగుంట స్టేషన్ లలో రైల్వే ప్రయాణికులకు లబ్ధి జరుగుతుంది. మొత్తం దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రత్యేక రైలును పొడిగించడం వల్ల 18 ట్రిప్పులు ఈ రైలు ప్రజలకు సేవలను అందిస్తుంది.కాగా భువనేశ్వర్ యశ్వంతపూర్ 02811 రైలును కూడా పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైలును మే 24వ తేదీ నుంచి జూన్ 28వ తేదీ వరకు ప్రతి శనివారం నడపనున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో 02812 రైలు ప్రతి సోమవారం నడవనుంది. ఈ రైలు ప్రతి సోమవారం జూన్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.

# కూటమి సక్సెస్ రికార్డు స్థాయిలో పేదింటి గృహ ప్రవేశాలు



**అమరావతి:**ఈ సందర్భంగా కీలకమైన హామీని అమలు చేసేందుకు తీవ్ర కసరత్తుని చేస్తోంది. ఒకేసారి మూడు లక్షల మంది పేదలకు సొంతిళ్ళు నిర్మించి ఇవ్వడమే కాకుండా వారి చేత అదే రోజున గృహ ప్రవేశం చేయించాలని కూటమి సర్కార్ భావిస్తోంది. ఈ విధంగా లక్షల మంది పేదలకు ఒకేసారి సొంతింటి కోరికను తీర్చడమే కాకుండా భారీ ఎత్తున గృహ ప్రవేశం చేయించడం అంటే అతి పెద్ద రికార్డుగా చూస్తున్నారు.ఏపీలో చూస్తే కనుక సరిగ్గా మరో యాభై రోజుల సమయం మాత్రమే ఉంది. దాంతో అధికారులను ఈ విషయం మీద పరుగులు పెట్టిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లక్షల ఇళ్ళు జూన్ 12 నాటికి పూర్తి అయి గృహ ప్రవేశానికి సిద్ధం కావాల్సిందే అని ప్రభుత్వం పట్టుదల మీద ఉంది.మరో వైపు చూస్తే కనుక ఇప్పటివరకూ ఒక లక్షా డెబ్బై వేలకు పైగా పేదల ఇళ్ళు పూర్తి అయినట్లుగా అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇక మిగిలిన ఇళ్ళను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చూస్తున్నారు. ఈ విషయంలో నిధుల కొరత లేకుండా కూటమి ప్రభుత్వం చూస్తోంది. అవసరమైన పక్షంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకుని వచ్చి అయినా సకాలంలో ఈ ఇళ్ళను పూర్తి చేయిచాలని చూస్తున్నారు.ఈ మేరకు వరస సమీక్షలతో ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తోంది. కేవలం అధికారులు మాత్రమే కాకుండా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజా ప్రతినిధులు కూడా ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుతోంది. అంతా కలిసి జూన్ 12 నాటికి పేదింటి కలను తీర్చాలన్నది కూటమి ప్రభుత్వం సంకల్పంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారు.ఇదిలా ఉంటే దేశంలో ఇంత పెద్ద ఎత్తున మూడు లక్షల ఇళ్ళు ఒకేసారి గృహ ప్రవేశం చేయించిన సందర్భాలు అయితే లేవు. ఒక విధంగా ఇది జాతీయ రికార్డుగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలతో పాటు దేశమంతా జూన్ 12న ఏపీ వైపు ఆసక్తిగా చూసేలా ఈ భారీ కార్యక్రమం ఉంటుందని అంటున్నారు.ఇక జూన్ 12న మూడు లక్షల మంది పేదల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని కూడా గొప్పగా నిర్వహించేందుకు ప్రభుత్వం చూస్తోంది ఆ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అంతా ప్రతీ పేద ఇంటికీ వెళ్ళి వారిని కొత్త ఇంటికి గౌరవంగా తీసుకుని వెళ్ళి గృహ ప్రవేశం చేయిస్తారు అని అంటున్నారు.ఇది కూటమి ప్రభుత్వం చరిత్రలో సువర్ణ అక్షరాలలో నిలిచిపోవాలని ఏపీలో జూన్ 12 పేదలకు నిజమైన పండుగ కావాలని కూటమి సర్కార్ తపిస్తోంది. మొత్తం మీద చూస్తే ఒకేసారి మూడు లక్షల మంది పేదలకు సొంతింటిని అందిస్తే కనుక వారు కూటమి పక్షంగా ఎప్పటికీ ఉండడం ఖాయం. సంక్షేమం అంటే ఇదీ అని వైసీపీకి చూపించి మరీ ఆ పార్టీకి రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తీయడానికి కూడా దోహదపడతాయని అంటున్నారు.

# దేశంలో రోడ్డు ప్రమాదాల వెనుక భయానక నిజాలు



**హైదరాబాద్** :నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం గురించి వార్తల్లో వస్తూనే ఉంటుంది. లోయల్లో పడుతున్న బస్సులు, మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అమాయకుల ప్రాణాలు తీస్తున్న డ్రైవర్లు, భారీ వాహనాల కింద నలిగిపోతున్న ద్విచక్రవా హనాలు వంటి హృదయ విదారక దృశ్యాలు కామన్ అయి పోయాయి. ఈ ప్రమాదాలు దేశంలో నిశ్శబ్ద సంక్షోభాన్ని సూచి స్తున్నాయి. ఒక్క 2023లోనే దాదాపు లక్షా 72 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే ప్రతి రోజు సగటున 474 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. అంతే ప్రతి మూడు నిమిషాలకు ఓ ప్రాణం గాల్లో కలిసిపోతుంది.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన ఈ గణాంకాలు మన రోడ్ల భద్రత పై అనేక సందేహాలు, ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. 2023లో 10 వేల మంది చిన్నారులు, స్కూళ్లు, కాలేజీల సమీపంలో జరిగిన ప్రమాదాల్లో మరో 10 వేల మంది విద్యార్థులు మరణించారు. రోడ్డు పక్కన నడిచి వెళ్లే పాదచారులు కూడా అనుకోకుండా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఏకంగా 35 వేల మంది నడుచుకుంటూ వెళ్తుండగా జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తుందని ద్విచక్ర వాహనదారులే. వీటన్నిటికీ ప్రధాన కారణం అతివేగం.అంతేకాకుండా ప్రాథమిక భద్రతా చర్యలు తీసుకోకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. హెల్మెట్ ధరించకపోవడం వల్ల సుమారు 54 వేల మంది మరణించారు. అలాగే సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్ల మరో 16వేల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. వాహనాల్లో పరిమితికి మించి బరువు (ఓవర్‌లోడింగ్) వేయడం కూడా ప్రమాదాలకు దారితీస్తోంది. దీని వల్ల 12 వేల మంది మరణించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం 34 వేల ప్రమాదాలకు కారణమైంది. 2021 గణాంకాల ప్రకారం.. 13 శాతం ప్రమాదాలు డ్రైవర్ల దగ్గర సరైన లైసెన్స్ లేకపోవడం వల్లే సంభవించాయి.వాస్తవానికి మన రోడ్ల మీద తిరుగుతున్న అనేక వాహనాలు చాలా పాతవి. వాటిలో కనీస భద్రతా ప్రమాణాలు కూడా లేవు. దీనికి తోడు, భారతదేశంలో అస్తవ్యస్తంగా ఉండే ట్రాఫిక్ వ్యవస్థ కూడా ప్రమాదకరమైన పరిస్థితులకు కారణం అవుతుంది. పట్టణాల్లో వ్యాపారులు ఫుట్‌పాత్‌లను, రోడ్లను ఆక్రమించడంతో పాదచారులు తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్లపై నడవాల్సి వస్తోంది.

# నీ తండ్రికి పట్టిన గతి నీకు పట్టిస్తాం



**మహారాష్ట్ర** :బాలీవుడ్ సెలబ్రెటీలను భయపెడుతున్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ రాజకీయ నాయకులను సైతం వదిలి పెట్టడం లేదు. కొన్ని రోజుల క్రితం మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ ను బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చి హత్య చేసిన విషయం తెల్సిందే. ముగ్గురు దుండగులు ఆరు రౌండ్ల కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ మృతి చెందారు. బాబా సిద్ధిఖీ తర్వాత మహా పోలీసులు మరింతగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సెలబ్రెటీలను, రాజకీయ నాయకులను ఉంచుతున్నారు. ఇటీవలే సినిమా ఇండస్ట్రీకి చెందిన ఒక నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడిని అంటూ మెసేజ్ చేసి హత్య చేస్తామంటూ వార్నింగ్ ఇచ్చిన విషయం తెల్సిందే.ఆ విషయం మరవక ముందు దివంగత బాబా సిద్ధిఖీ తనయుడు జీషన్ సిద్ధిఖీ ని హత్య చేస్తామంటూ మెయిల్ వచ్చాయి. రూ.10 కోట్లు ఇవ్వాలని, లేదంటే నిన్ను కూడా నీ తండ్రి మాదిరిగానే క్రూరంగా చంపేందుకు వెనకాడబోం అని హెచ్చరించారు. మెయిల్ ద్వారా పదే పదే హెచ్చరికలు రావడంతో జీషన్ సిద్ధిఖీ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే అయిన జీషన్ సిద్ధిఖీ ఫిర్యాదు నమోదు చేసిన పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. గతంలో బాబా సిద్ధిఖీని చంపిన వారిని, అందుకు సహకరించిన వారిని అరెస్ట్ చేసిన పోలీసులు ప్రధాన ముద్దాయి కోసం ఇంకా వెతుకుతూనే ఉన్నారు.బాబా సిద్ధిఖీ మరణ వార్త మరవకముందే ఆయన కుమారుడిని చంపేస్తామంటూ బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా ముంబై పోలీసులు ఉలిక్కి పడ్డారు. ఇప్పటికే శాంతి భద్రతల విషయమై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని భావిస్తున్నారు. ఇప్పటికే వచ్చిన మెయిల్ ఆధారంగా నేరస్తులను ట్రేస్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. డీ అనే కంపెనీ నుంచి జీషన్ సిద్ధిఖీ కి బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఆ కంపెనీ వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే పోలీసులు కీలక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.సల్మాన్ ఖాన్‌ను హత్య చేస్తామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరించిన విషయం తెల్సిందే. ఆ హెచ్చరికల నేపథ్యంలో సల్మాన్ ఖాన్‌కి పదుల కొద్ది సెక్యూరిటీ కల్పిస్తున్నారు. పోలీసులు మాత్రమే కాకుండా పదుల కొద్ది ప్రైవేట్ సెక్యూరిటీతో సల్మాన్ ఖాన్ బయటకు వస్తున్నాడు. ఆ మధ్య బర్త్‌డే సందర్భంగా కూడా బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ నుంచి అభిమానులను చూసి అభివాదం చేయడం జరిగింది. లారెన్స్ బిష్ణోయ్ బెదిరింపులతో పోలీసులు తల పట్టుకున్నారు. జీషన్ సిద్ధిఖీ కి ఇప్పటికే పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన్ను కాపాడేందుకు పోలీసులు సాధ్యం అయినన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఈ సారీ 'వారసుల'కు సారీనేనా



**తిరువూరు:**గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేకమంది నాయకులు తమ వారసులను నిలబెట్టాలని భావించారు, ముఖ్యంగా వైసిపి నుంచి ఈ డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ ఇది అత్యంత కీలకమైన ఎన్నికని ఈసారి మనం విజయం సాధించేందుకు జూనియర్లు పనికిరారని భావించిన వైసీపీ అధినేత జగన్ కొత్తవారికి పెద్దగా అవకాశాలు ఇవ్వలేదు. అలాగని అసలు అవకాశాలు ఇవ్వకుండా చేశారా అంటే కొంతమంది కొత్త వారిని తీసుకొచ్చారు. తిరువూరు, సింగనమల లాంటి చోట్ల నిలబెట్టారు.అయితే ఆయన చేసిన ప్రయోగాలు వికటించాయి. ఆయన నిలబెట్టిన కొత్త వారితో పాటు సీనియర్లు కూడా కూటమి తుఫానులో కొట్టుకుపోయారు. ఇక వచ్చే ఎన్నికల కోసం కొంతమంది నాయకులు ఇప్పటి నుంచి తమ వారసులను రంగంలోకి దింపాలని భావిస్తున్నారు. వీరిలో ధర్మాన ప్రసాదరావు తనయుడు అదేవిధంగా ధర్మాన కృష్ణ దాస్ తనయుడు ఇక మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు ప్రధానంగా తెర మీదకు వచ్చారు. ప్రస్తుతం తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేస్తున్నట్టు తెలుస్తోంది.దీనిపై పెద్దగా ప్రచారం రావట్లేదు కానీ ఆయన గ్రామాల్లో తిరుగుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ధర్మాన ప్రసాదరావు అంటీ ముట్టినట్టు ఉన్నప్పటికీ తన కుమారుడిని వచ్చేసారి ఎన్నికల్లో వైసిపి నుంచి నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. ఇక కృష్ణ దాస్ ఇప్పటికే రిటైర్మెంట్ పై సూచనలు ఇచ్చేశారు. తాను రిటైర్ కాబోతున్నట్టు ప్రకటించుకున్నారు. దీంతో ఆయన కుమారుడు ఎంట్రీ దాదాపు ఖాయమైనట్టు సమాచారం.

మరి వచ్చే ఎన్నికల సమయానికి వైసీపీ కొత్తవారికి అవకాశం కల్పిస్తుందా అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో కల్పించే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం మళ్లీ ఎన్నికలు కూడా ఇంతే టైట్‌గా ఇంతకన్నా ఎక్కువ పోటీగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. మూడు పార్టీలు కలిసి ఉండటం, పైగా పవన్ ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా కొనసాగుతూ ఉండటం చంద్రబాబుకు కూడా గ్రాఫ్ పెరుగుతున్న నేపథ్యంలో వైసిపి మరోసారి కూడా వారసులకు అవకాశం లేకుండా రాజకీయాలకు వెళుతుందనే తెలుస్తాది.ముఖ్యంగా సీనియర్లకు ఉన్న హవా జూనియర్లకు లేకపోవడం అదేవిధంగా జూని యర్లను చూసి ప్రజలు ఓటు వేసే పరిస్థితి కనిపించిన నేపథ్యంలో వైసిపి అధినేత ఈ నిర్ణయం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# అన్న దాతకు గుడ్ న్యూస్ చెప్పిన బాబు



**హైదరాబాద్** :అన్నదాత అంటే మొదటిగా సమాజం గౌరవించుకోవాల్సిన వాడు. పట్టెడు అన్నం ప్రజలకు పెట్టేవాడు. అటువంటి అన్న దాతకు ఎంత సాయం చేసినా తప్పులేదు. వ్యవసాయంలో సాయం ఉంది. కానీ రైతుకు మాత్రం అది దక్కడం లేదు. అయితే 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి అన్నదాతను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.వారికి అంతకు ముందు వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసా నిధులను పెంచుతామని ప్రకటించింది. ఏకంగా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని స్పష్టం చేసింది. అయితే 2024 జూన్ 12న అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఇప్పటిదాకా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయలేదు. దాంతో రైతులలో ఆందోళన మొదలైంది.అయితే అన్ని వివరాలు చూసుకుంటూ పకడ్బందీగా ఈ పథకాన్ని అమలు చేయడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ సమయం తీసుకుంది అని అంటున్నారు. ఇక ఈ పథకంలో మార్పు ఏంటి అంటే మూడు విడతలుగా చెల్లించడం. అంతే కాదు కేంద్రం ఇచ్చే పీఈం కిసాన్ సమ్మాన్ పథకం నిధులను కూడా కలుపుకుంటూ ఇవ్వడం. ఈ లెక్కన ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చేది పద్నాలుగు వేలు అన్న మాట. ఆ మిగిలిన ఆరు వేలూ కేంద్రం కిసాన్ సమ్మాన్ నుంచి ఇస్తుంది.ఈ విధంగా ప్రతీ విడతలో కూటమి ప్రభుత్వం నాలుగు వేలు కేంద్రం నుంచి రెండు వేలు కలిపి ఆరు వేల రూపాయలు చెల్లిస్తారు. ఇక అన్నదాత సుఖీభవ పథకాన్ని మే నెలలో ప్రారంభిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.దాంతో రైతులకు ఖరీఫ్ సీజన్ కోసం ఆరు వేల రూపాయలు మొదటి విడతగా దక్కే చాన్స్ ఉంది. అలాగే రబీ సీజన్ కి అంటున్నారు.

## వినే తీరిక చంద్రబాబు గారికి లేదు



**విశాఖపట్నం:**ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు విశాఖపట్నంలో 60 ఎకరాల భూ కేటాయింపు వ్యవహారం రాజకీయరంగు పులుముకుంది. విశాఖ ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడ వద్ద 56.36 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడం వెనుక అక్రమాలు చోటు చేసుకున్నాయని విజయవాడకు చెందిన లోక్‌సభ మాజీ సభ్యుడు కేశినేని నాని ఆరోపించారు.టాటా కన్సల్టెన్సీ సర్వీస్ భూమి కేటాయించడాన్ని ప్రశంసించారు నాని. ఇది- పలు ఐటీ దిగ్గజ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడానికి, వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడానికి, తద్వారా రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు.అదే సమయంలో ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు ప్రక్రియను కేశినేని తప్పుపట్టారు. అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ సంస్థకు 60 ఎకరాల భూమి కేటాయింపుపై విధానంపై అనుమానాలు వ్యక్తమౌతోన్నాయని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. తన ఫేస్‌బుక్ అధికారిక అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. ఉర్సా క్లస్టర్స్ సంస్థ ఏర్పాటైన కొన్ని వారాలకే భారీ ఎత్తున భూమిని కేటాయించడం సహేతుకం కాదని అన్నారు. ఈ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులను అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు. సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలేజీలో కలిసి చదువున్నారని నాని తెలిపారు.

## కొత్త పాత్రలో విజయసాయిరెడ్డి పూర్తి బట్టలు విప్పేస్తా.



**అమరావతి:**ఏపీలో వైసీపీ హయాంలో ఓ వెలుగు వెలిగిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా రాజకీయాలు వదిలేసి వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. అయితే ఇప్పటికీ రాజకీయాల్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఎంపీ పదవి వదిలేశాక పూర్తిగా సైలెంట్ అయిపోతారని భావించిన సాయిరెడ్డి.. వైసీపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టడంతో ఇప్పుడు ఆయనకు కౌంటర్లు కూడా మొదలయ్యాయి. దీంతో ఆయన తిరిగి స్పందిస్తున్నారు.వైసీపీ హయాంలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాజ్ కెసిరెడ్డిని పోలీసులు తాజాగా గోవా నుంచి వస్తుండగా అరెస్టు చేశారు. ఆయన్ను ఇవాళ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాజ్ కసిర్డికి ఉచ్చు బిగించేందుకు సహకరిస్తున్న విజయసాయిరెడ్డిపై ఆయన మండిపడుతున్నారు. మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డేనంటూ గతంలో సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యల ఆధారంగా సిట్ ఆయన్ను సాక్షిగా పిలిపించి విచారణ జరిపింది. ఇందులో సాయిరెడ్డి ఇచ్చిన వివరాల ఆధారంగా కెసిరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ లోపు సాయిరెడ్డి కామెంట్స్ పై స్పందిస్తూ ఆడియో విడుదల చేసిన కెసిరెడ్డి విజయసాయిరెడ్డిని బట్టేబాజ్ అన్నారు. తన కేసు వ్యవహారం తేలగానే సాయిరెడ్డి అక్రమాల్ని బయటపెడతానంటూ ప్రకటించారు. కానీ ఆలోపే ఆయన అరెస్టు అయ్యారు.

## ఏపీలో కొత్త పెన్షన్లకు ముహూర్తం ఫిక్స్ 6 లక్షల మందికి



**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎదురు చూస్తున్న కొత్త పెన్షన్లు ఇచ్చే ప్రక్రి యను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు మంత్రివర్గ ఉపసంఘం లబ్దిదారుల గుర్తింపు, దర ఖాస్తుల స్వీకరణ సహా ఇతర కార్యక్ర మాలపై చర్చిస్తోంది. ఇవి పూర్తయ్యాక లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈసారి పెన్షన్ల కోసం దాదాపు 6 లక్షల దరఖాస్తులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.రాష్ట్రంలో కొత్త పెన్షన్ల మంజూరు కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే పెన్షన్లపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఓసారి భేటీ అయింది. ఈ వారంలో మరోసారి భేటీ అయి ప్రభుత్వానికి పంపే ప్రతిపాదనలు ఖరారు చేయబోతోంది. వీటిని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ మొత్తం ప్రక్రియ జూన్ నెలాఖరుకు పూర్తి చేసి జూలై నుంచి కొత్త పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.రాష్ట్రంలో ప్రస్తుతం వివిధ కేటగిరీల్లో 63 లక్షల మంది ఇస్తున్నారు.

## మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు అరెస్ట్



**ముంబై:**గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ముంబైకి చెందిన నటి కాదంబరీ జెత్వానీపై వేధింపులకు పాల్పడిన వ్యవహారంలో మాజీ ఇంటెలిజెన్స్ ఛీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు అయ్యారు. ఏపీ సీఐడీ అధికారులు ఇవాళ ఉదయం హైదరాబాద్ లో పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆయన్ను విజయవాడకు తీసుకొచ్చి ప్రాధమిక విచారణ తర్వాత కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉంది.వైసీపీ సర్కార్ అధికారంలోకి రాగానే సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన పీఎస్సార్ ఆంజనేయులుకు ఇంటెలిజెన్స్ ఛీఫ్ పదవి దక్కింది. ఆ తర్వాత ఏపీపీఎస్సీ సెక్రటరీగా కూడా అదనపు బాధ్యతల్లో పనిచేశారు. ఆ సమయంలో ముంబైకి చెందిన ఓ పారిశ్రామికవేత్త కోసం ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో నటి కాదంబరీ జెత్వానీపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ముగ్గురు ఐపీఎస్ లపై ఆరోపణలు ఉన్నాయి. వీరిలో పీఎస్సార్ ఆంజనేయులు పాత్ర కీలకంగా మారింది.పీఎస్సార్ ఆంజనేయులు మరో ఇద్దరు ఐపీఎస్ లు విశాల్ గున్నీ, కాంతి రాణా టాటా సాయంతో కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడే కుట్రకు తెరలేపారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నటి జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు జరుపుతున్న సీఐడీ అధికారులు ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ ల సస్పెన్షన్ కు సిఫార్సు చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసంది. అయితే ఈ కుట్రలో కీలకమైన పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేయకుండా వదిలేయడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో సీఐడీ పీఎస్సార్ ను హైదరాబాద్ లో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

## తిరుమలలో రద్దీ భక్తులకు విజ్ఞప్తి చేసిన టీటీడీ



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు తోడు కావడం వల్ల శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. ఆదివారం నాడు శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలు దాటింది. 82,746 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,078 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.85 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏడు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో టీటీడీ అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. వేసవిలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా తక్షణ చర్యలకు దిగారు. నారాయణగిరి సహా ఇతర షెడ్ల వద్ద నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మంచినీరు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేపట్టారు.

# విజయసాయిరెడ్డి భయపెడుతున్నారా



**అమరావతి:**విజయసాయిరెడ్డి వైసీపీ గేట్లు తెరచుకుని బయటకు వచ్చేశారు. ఆయన అన్నీ తెలిసిన వారు. అధినాయకత్వం గురించి పూర్తి అవగాహన ఉన్నవారు. మరి ఆయన ఎదురుగా నిలిచి సవాల్ చేస్తే అది వైసీపీ కోటకే బీటలు వేసే పరిస్థితి కల్పిస్తుందని అంటున్నారు. అంతే కాదు వైసీపీని అతలాకుతలం చేసే స్థితి కూడా ఉంటుందని అంటున్నారు.ఒకనాటి ట్రబుల్ షూటర్ ఈనాడు వైసీపీకి ట్రబుల్ క్రియేటర్ గా మారారా అంటే ఆలోచించాల్సిందే అని అంటున్నారు. విజయసాయిరెడ్డి లాంటి వారిని పార్టీ తన వెంటే ఉంచుకోవాల్సి ఉంటుంది. కానీ వైసీపీ అధినాయకత్వంతో ఆయనకు ఎక్కడ బెడిసిందో ఏమో లేక హైకమాండ్ ఎందుకు ఆయనను వద్దు అనుకుందో తెలియదు కానీ విజయసాయిరెడ్డి వర్సెస్ వైసీపీ ఎపిసోడ్ లో భారీ మూల్యం మాత్రం వైసీపీయే చెల్లించాల్సి వస్తుందని అంటున్నారు.
విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ఒక ట్వీట్ వైసీపీని భయపెట్టేది గానే ఉంది అని అంటున్నారు. విప్పింది సగం బట్టలే అని అంటూ ఆయన చేసిన లేటెస్ట్ ట్వీట్ వైసీపీలో ప్రకంపనలు రేపుతోంది. పైగా తాను లిక్కర్ స్కాం లో విజిల్ బ్లోయర్ పాత్రధారిని అని ఆయన చెప్పుకున్నారుఇప్పటిదాకా దొరికిన దొంగల దొంగలు దొరకని దొంగలు తన పేరుని ఈ స్కాం లో లాగుతున్నారని ఆయన చెప్పడమూ ఇల రాజకీయ కలకలమే. తానూ ఏ ఒక్క రూపాయీ ముట్టలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అంతే కాదు లిక్కర్ దొంగల బట్టలు సగం మాత్రమే విప్పారు, వారి మిగతా బట్టలు విప్పేందుకు తాను పూర్తి స్థాయిలో సహకరిస్తాను అని ఆయన చేసిన ఈ ట్వీటూ రాజకీయంగా సెగలూ పొగలూ రేపుతోంది.ఇక విజయసాయిరెడ్డి ఓపెన్ అయిపోయారా అన్న చర్చ కూడా సాగుతోంది. నేను సహకరిస్తాను అని ఆయన చెప్పడం ద్వారా ఎవరిని గురి పెట్టారు అన్నది కూడా చర్చిస్తున్నారు. మొత్తం మీద చూస్తే విజయసాయిరెడ్డి ప్రతి కదలిక అడుగు అన్నీ కూడా వైసీపీని ఇరకాటంలో నెట్టేలాగానే ఉన్నాయి. ఏపీలో లిక్కర్ స్కాం విషయంలో నిజాలు ఏమిటో విప్పేందుకు అన్నీ చెప్పేందుకు సిద్ధం అని ఒకనాటి వైసీపీ పునాది వంటి నేత చెబుతున్నారు అంటే ఎవరిని ఇది టార్గెట్ చేస్తుందో ఎవరి కొంప మునుగుతుందో అన్న చర్చ అయితే సర్వత్రా ఉంది. ఏది ఏమైనా విజయ సాయిరెడ్డి మాత్రం భయపెట్టేస్తున్నారు .

## బొమ్మ హెలికాప్టర్ ఎగరటం లేదని షాప్ యజమానిపై పోలీసులకు బాలుడి కంప్లైంట్




**కర్నూలు:**సహజంగా చాలామంది పెద్దలే పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటేనే భయపడతారు. తమ ఇళ్లల్లో ఏదైనా చోరీ జరిగినప్పటికీ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి కాస్త తటపటాయిస్తారు. పోలీసులంటే సమాజంలో చాలామందికి గౌరవంతో పాటుగా, ఒకింత భయం కూడా ఉంటుంది. అందుకే పోలీసుల వద్దకు వెళ్లాలంటే జంకుతారు. అలాంటిది పోలీసులంటే భయం లేకుండా, ఎంతో ధైర్యంగా చిన్నపిల్లలు కొందరు ఇటీవల కాలంలో పోలీసులకు ఫిర్యాదు చేయడం ఆసక్తికరంగా మారింది.పోలీస్ స్టేషన్ లకు భయం లేకుండా వెళ్తున్న పిల్లలుగతంలో తన పెన్సిల్ పోయిందని, స్కూల్లో తనతోపాటు చదువుకుంటున్న ఓ విద్యార్థి తన పెన్సిల్ దొంగతనం చేశాడని కేసు పెట్టాలని ఓ పిల్లవాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కర్నూలు జిల్లా పెద్ద కడుబూరు గ్రామంలో హనుమంతు అనే బాలుడు తన పెన్సిల్ తన తోటి విద్యార్థి దొంగతనం చేశాడని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయితీ పెట్టాడు.ఆ తర్వాత మరో విద్యార్థి తన సైకిల్ దొంగతనం అయిందని, ఇంటి దగ్గర పెట్టిన సైకిల్ పోయిందని, తన సైకిల్ వెతికి పెట్టాలంటూ ఫిర్యాదు చేశాడు. ఇక తాజాగా బొమ్మ హెలికాప్టర్ ఎగరడం లేదని అమ్మిన షాప్ యజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఒక బాలుడు తనకు న్యాయం చెయ్యాలని పోలీసులను కోరాడు. తనను షాపు యజమాని మోసం చేశాడని ఫిర్యాదు చేశారు.బొమ్మ హెలికాప్టర్ కొన్న బాలుడు.. ఆపై జరిగిందిదేసంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఉండే తన అమ్మమ్మ ఇంటివద్ద జరిగే ఒక జాతరకు తాతతో కలిసి వెళ్లిన పదేళ్ళ వినయ్ రెడ్డి అనే బాలుడు, జాతరలో రూ.300 పెట్టి ఒక బొమ్మ హెలికాప్టర్ కొన్నాడు. అది ఎగరకపోవడంతో రెండోసారి వెళ్లి ఆ హెలికాప్టర్‌ను ఇచ్చి వేరే హెలికాప్టర్ బొమ్మ తెచ్చుకున్నాడు. అది ఎగరకపోవడంతో మూడోసారి మళ్లీ వెళ్లగా ఆ షాప్ యజమాని హెలికాప్టర్ మార్చి వేరేది ఇచ్చాడు.ఆ హెలికాప్టర్ కూడా ఎగరకపోవడంతో బొమ్మను వాపస్ ఇవ్వడానికి వెళ్లగా, షాప్ యజమాని బొమ్మను తీసుకోకుండా బాలుడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మూడు సార్లు బొమ్మ మార్చి ఇచ్చినా, మళ్ళీ వచ్చావని మండిపడ్డారు. దీంతో షాప్ యజమాని తనను మోసం చేశాడని బాలుడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.బాలుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ జాతరకు ఒక కానిస్టేబుల్‌ను పంపగా, అప్పటికే షాప్ యజమాని జాతర నుండి వెళ్ళిపోయాడు. దీంతో బాలుడి తాతను పిలిచి, బాలుడిని సముదాయించి పోలీసులు ఇంటికి పంపించారు. అయితే ఎలాంటి భయం, ఇంకెవరి సహకారం లేకుండా పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాలుడిని పోలీసులు అభినందించారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాలుడి వైరల్ అవుతుంది.

## మహిళలు స్నానం చేస్తుండగా ఫోటోలు, వీడియోలు..



**హైదరాబాద్:**మహిళలపై జరుగుతున్న వేధింపులు, నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వీటికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. బహిరంగ ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రదేశాల్లో మహిళలపై ఆకృత్యాలు జరుపుతున్న ఘటనలను, నేరాలకు పాల్పడడాన్ని గమనించవచ్చు. కానీ ఇప్పుడు అనూహ్యంగా వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించే ఘటన ఏకంగా నివాస ప్రాంతాల్లోనే చోటు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ లోని మధురానగర్‌లో చోటు చేసుకుంది. స్థానిక కమ్యూనిటీ హాల్‌లో కొన్ని సంవత్సరాలుగా ఒక కుటుంబం విధులు నిర్వహిస్తూ అక్కడే నివసిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన యువతి సమీపంలోని చీరల షాప్‌లో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తోంది. సోమవారం ఉదయం ఆమె విధులకు వెళ్లే ముందు స్నానం చేసేందుకు వాష్ రూం కి వెళ్లింది.అక్కడ సబ్బు కోసం వెతుకుతుండగా ఆమెకు అకస్మాత్తుగా మొబైల్ ఫోన్ తగిలింది. ఈ ఘటనతో ఆమె భయాందోళనకు గురై, వెంటనే దుస్తులు ధరించి బయటకు వచ్చి చూసేసరికి.. అక్కడే ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న వై. మరియాలి కుమార్ స్నానం గది పక్కన దాక్కుని కనిపి ంచాడు.వెంటనే ఆమె ఈ విషయం తన భర్తకు తెలియజేయగా.. అతను వచ్చి నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. అయితే మరియాలి అప్పటికే తన మొబైల్‌తో అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలు సంఘటన వివరాలను సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డికి తెలియజేయగా.. వారు మరియాలిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అయితే గత ఐదేళ్లుగా మహిళలు స్నానం చేసే సమయంలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వారిని వేధిస్తున్నని పోలీసుల విచారణలో అంగీకరించాడు.తన మొబైల్‌లో ఉన్న డేటాను తానే తొలగిం చా నని ఒప్పుకున్నాడు. అయితే డిజిటల్ ఫోరెన్సిక్ సహాయంతో పోలీసులు మిగతా వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే హైదరాబాద్ వంటి మహానగరంలో నడిబొడ్డున కూడా ఈ తరహా ఘటనలు జరగడం మహిళల భద్రతపై అను మానాలను లేవనెత్తుతోంది. నివాస ప్రాంతాలు, కమ్యూనిటీ హా ల్లు, బాత్‌రూమ్‌లు వంటి ప్రైవేట్ ప్రదేశాల వద్ద సీసీ కెమె రాలు, భద్రతా ప్రమాణాలు ఉండేలా సూచిస్తున్నారు.

## వారికి షాక్ నిర్మిస్తే కూల్చేస్తాం హైడ్రా కమీషనర్ వార్నింగ్



**హైదరాబాద్:**హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపైన హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టే వారికి నోటీసులు ఇచ్చి కూల్చివేతలకు పాల్పడుతున్నారు. హైదరాబాద్ నగర పరిధిలో సరైన అనుమతులు లేని భవనాల కూల్చివేతలు తప్పవని పదేపదే హెచ్చరిస్తున్నారు. అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు హైడ్రా అధికారులు.ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాముఖ్యంగా చెరువుల పరిధిలో, ఎఫ్ టి ఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలను బుల్డోజర్ లతో తొలగిస్తున్నారు. నిర్మాణాలను తొలగించకూడదని చేసే ఒత్తిడి లను లెక్కచేయకుండా హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఎవరైనా కబ్జా చేస్తే వదిలేదే లేదని తేల్చి చెప్తున్నారు.ఇటీవల హఫీజ్ పేట, రాయదుర్గం ప్రాంతాలలో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఎమ్మెల్యే భూములను ఆక్రమించినట్లు గుర్తించి చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు ఎంతటి వారైనా ఆక్రమణలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు.ప్రజావాణికి ఫిర్యాదులు,, కమీషనర్ ఆదేశాలు ఇక తాజాగా హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ నగరంలోని ఆక్రమణలకు పాల్పడే వారికి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలోని లేఅవుట్లు, నివాస ప్రాంతాలలో రహదారులకు అడ్డంకులు కలిగిస్తే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. కొంతమంది రహదారులపైన గోడలు నిర్మించి, రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నారని, ప్రజా స్థలాలను ఆక్రమిస్తున్నారు అని ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులతో కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.ప్రజల అవసరార్థం ఇచ్చిన ప్రజా స్థలాలను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని కొందరు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చేసిన ఫిర్యాదుకు కమిషనర్ స్పందించారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులు, ఫుట్ పాత్ లపై ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. 2024జూన్ నెలలో హైడ్రా కూల్చివేతలు ప్రారంభం అయిన నాటి నుండి నేటివరకు అనేక ప్రాంతాలలో హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి.అయితే ఆక్రమణలకు పాల్పడిన వారే కాక, తెలీక కొనుక్కున్న సామాన్య , మధ్య తరగతి ప్రజలు కూడా హైడ్రా కూల్చివేతలతో నిరాశ్రయులయ్యారు.

# సికింద్రాబాద్ నుంచి వారణాశి అయోధ్య స్పెషల్




**సికింద్రాబాద్ :**సరస్వతి పుష్కరాల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశి (వారణాశి) పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. తొమ్మిది రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 8వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో పూరీ- గయ- వారణాశి- అయోధ్య, ప్రయాగ్‌రాజ్ ఉన్నాయి. పూరీలో జగన్నాథుడి ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయాలను దర్శించుకోవచ్చు. గయలో ప్రఖ్యాత విష్ణుపాద ఆలయంలో పూజలు చేయవచ్చు. వారణాశి- కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ కూడా ఈ టూర్ ప్యాకేజీలో చేర్చారు.అయోధ్యలో చారిత్రాత్మక బాలరాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను యాత్రికులు దర్శించుకోవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించే అవకాశం ఉందీ టూర్ ప్యాకేజీ ద్వారా. ప్రయాగ్‌రాజ్‌తో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 16,800 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 15,700 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీ (3ఏసీ)లో పెద్దలకు 26,600, పిల్లలకు 25,300 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీ (2ఏసీ)లో పెద్దలకు 34,900, పిల్లలకు 33,300 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నా ఫోన్ తీసుకుంటావా లెక్చరర్ ను చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**విశాఖపట్నం:** విశాఖపట్నం జిల్లాలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో దారుణం చోటు చేసుకుంది. కళాశాల ప్రాంగణంలో మొబైల్ ఫోన్ వాడొద్దన్న నిబంధన పాటించకుండా ఫోన్ మాట్లాడుతున్న ఓ విద్యార్థిని నుంచి మహిళా లెక్చరర్ ఫోన్ లాక్కోవడంతో ఆగ్రహించిన విద్యార్థిని, లెక్చరర్‌పై దాడికి పాల్పడింది. ఈ ఘటన భీమునిపట్నం మండలం దాకమర్రి సమీపంలోని రఘు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగినట్లు సమాచారం. సోమవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కళాశాల ఆవరణలో విద్యార్థిని ఫోన్ మాట్లాడుతూ ఉండగా, అక్కడే ఉన్న మహిళా లెక్చరర్ ఆమెను అడ్డుకుని ఫోన్ తీసుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన విద్యార్థిని, లెక్చరర్‌ను దుర్భాషలాడుతూ "రూ.12 వేల



విలువైన నా సెల్ ఫోన్ తీసుకుంటావా" అంటూ వాగ్వాదానికి దిగింది. వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో, విద్యార్థిని తన కాలికి ఉన్న చెప్పుతో లెక్చరర్‌పై దాడి చేసింది. ఈ ఊహించని పరిణామంతో అవాక్కయిన లెక్చరర్ సైతం ఆత్మరక్షణ కోసం విద్యార్థినిపై ప్రతిదాడికి యత్నించారు. వెంటనే అక్కడే ఉన్న తోటి విద్యార్థులు, కొందరు సిబ్బంది కల్పించుకుని ఇద్దరినీ విడదీశారు. ఈ ఘటన మొత్తాన్ని అక్కడే ఉన్న మరో విద్యార్థి సెల్ ఫోన్‌లో వీడియో తీయడంతో అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కళాశాల ప్రాంగ ణంలో విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకూడదనే నిబంధన ఉన్నప్ప టికీ, కొంతమంది విద్యార్థులు నిబంధనలను ఉల్లంఘి స్తున్నా రని, ఇలా ఫోన్లు స్వాధీనం చేసుకున్నప్పుడు కొందరు విద్యా ర్థులు ఇలాగే దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలుస్తోంది. గురు శిష్యుల సంబంధానికి మాయని మచ్చ తెచ్చేలా జరిగిన ఈ ఘటనపై రఘు కాలేజీ యాజమాన్యం స్పందించి, అంతర్గత విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# ఇక హారన్ల గోల ఉండదు వాటి స్థానంలో తబలా, ఫ్లూట్



**హైదరాబాద్ :** దేశంలో పెరుగుతున్న శబ్ధ కాలుష్యం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా వాహనాల హారన్ల మోతతో నగరాలు, పట్టణాలు నిత్యం హోరెత్తిపోతున్నాయి. ఈ బాధ నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ వినూత్నమైన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇకపై రోడ్లపై హారన్ల స్థానంలో తబలా, ఫ్లూట్, వయోలిన్ వంటి సంగీత వాయిద్యాల శబ్దాలు వినిపించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఇది నిజంగా జరిగితే, ట్రాఫిక్ జామ్‌లో కూడా మన చెవులు సంగీతంతో నిండిపోతాయి. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ఈ ఆసక్తికర ప్రతిపాదనను ప్రకటించారు. వాహన హారన్‌లుగా భారతీయ సంగీత వాయిద్యాల శబ్దాలను తప్పనిసరి చేస్తూ ఒక చట్టాన్ని ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లూట్, తబలా, వయోలిన్, హార్మోనియం వంటి శబ్దాలను ఉపయోగించడం ద్వారా వాహన హారన్‌లను మరింత ఆహ్లాదకరంగా మార్చడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంత్రి గడ్కరీ మాట్లాడుతూ.. దేశంలోని వాయు కాలుష్యానికి రవాణా రంగం 40శాతం కారణమని ఆయన అంగీకరించారు. దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఇప్పటికే పర్యావరణ అనుకూల వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఇప్పుడు శబ్ద కాలుష్యంపై దృష్టి సారించి, ఈ కొత్త ఆలోచనను అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఒకసారి ఇది అమల్లోకి వస్తే, రోడ్లపై విసుగు కలిగించే హారన్ల గోలకు స్వస్తి చెప్పవచ్చు. అంతేకాకుండా, భారతీయ ఆటోమొబైల్ రంగం వృద్ధిని కూడా గడ్కరీ ప్రస్తావించారు. ద్విచక్ర వాహనాలు, కార్ల ఎగుమతుల ద్వారా దేశం భారీగా ఆదాయం పొందుతోందని, 2014లో రూ.14 లక్షల కోట్లుగా ఉన్న ఈ పరిశ్రమ ఇప్పుడు రూ. 22 లక్షల కోట్లకు పెరిగిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, భారత్ జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా అవతరించిందని ఆయన గర్వంగా చెప్పారు.

# కాదంబరి కేసులో పీఎస్సార్ అరెస్టు సరే..

**ముంబై:** చెందిన సినీ నటి కాదంబరి జెత్వానీ కేసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు రాష్ట్ర రాజకీయాలు, పోలీసు వర్గాల్లో కలకలం సృష్టించింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నమోదైన ఈ కేసులో ఆయన అరెస్టు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి విజయవాడకు తరలిస్తున్న ఈ పరిణామంపై అనేక వర్గాల నుంచి స్పందనలు వస్తున్నాయి. ఈ అరెస్టుపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వ్యక్తం చేసిన వ్యాఖ్యలు రాజకీయ కోణాన్ని మరింత స్పష్టం చేస్తున్నాయి. పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు వార్తను "శుభవార్త"గా అభివర్ణించడం వెనుక, గత ప్రభుత్వంతో, ముఖ్యంగా అప్పటి అధికార యంత్రాంగంతో ఆయనకున్న విభేదాలు, ఆరోపణలు ప్రధాన కారణాలుగా కనిపిస్తు న్నాయి. రఘురామకృష్ణంరాజు తన వ్యాఖ్యల్లో పీఎస్సార్ ఆంజనేయులు గత ప్రభుత్వ హయాంలో పీసీబీ అధికారిగా, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డారని తీవ్రంగా ఆరోపించారు. ఇది ఒక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌పై అధికార పార్టీకి చెందిన ఒక కీలక పదవిలో ఉన్న నాయకుడు చేసిన ప్రత్యక్ష ఆరోపణ



కావడం గమనార్హం. అంతేకాకుండా తనపై గతంలో జరిగిన దాడి కేసులో కూడా పీఎస్సార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని, ఆయన ఆ కేసులో ఏ2గా ఉన్నారని రఘురామ గుర్తు చేశారు. ఈ దాడికి పీఎస్సార్, మరో ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కలిసి వ్యూహరచన చేశారని ఆయన పేర్కొన్నారు. కాదంబరి జెత్వానీ కేసులో పీఎస్సార్ అరెస్టును తన కేసుతో అనుసంధానిస్తూ, తన కేసు విచారణ వేగంపై రఘురామ ప్రశ్నలు లేవనెత్తారు. జెత్వానీ కేసులో అరెస్టు జరిగినంత వేగంగా తన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని, కనీసం విచారణకు కూడా ఎందుకు పిలవలేదని రఘురామ ప్రశ్నించారు. దెబ్బలు తిన్న బాధితుడిగా తన కేసు కనీసం మారుతీ 800 కారు వేగంతో సాగుతుందని ఆశిస్తే, ప్రస్తుత విచారణ రోడ్డు రోలర్ వేగంతో నడుస్తోందని ఆయన చేసిన వ్యాఖ్యలు, తన కేసు పురోగతి పట్ల ఆయనకున్న తీవ్ర అసంతృప్తిని తెలియజే స్తున్నాయి. అయితే, విచారణ ఒకసారి వేగం పుంజుకుంటే ఆగదని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పడం ద్వారా, భవిష్యత్తులో తన కేసులో కూడా పురోగతి ఉంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు, దానిపై రఘురామకృష్ణంరాజు స్పందన కేవలం రెండు కేసుల విచారణకు సంబంధించిన అంశాలుగానే కాకుండా, దీని వెనుక రాజకీయ కోణం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం లేదా అధికార పార్టీ నాయకుల ద్వారా ఇలాంటి వ్యాఖ్యలు రావడం, అరెస్టులు జరగడం సాధారణమే అయినప్పటికీ, ఒక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్టు, దానిని అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు స్వాగతిస్తూ, దానిని తన వ్యక్తిగత కేసుతో ముడిపెట్టడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. పీఎస్సార్ ఆంజనేయులుపై వచ్చిన ఆరోపణలు, రఘురామ తనపై చూడాలి.

# సీఎం చంద్రబాబు పైనే గురిపెట్టిన కేశినేని..



**విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భూమి కేటాం ఖంచడం పట్ల పారిశ్రామిక వర్గాల్లో, ప్రజల్లో హర్షం వ్యక్తమ వుతోంది. ఇది రాష్ట్రానికి పెట్టుబడులను, ఉద్యోగ అవకాశాలను తీసుకురావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ప్రపంచ టెక్నాలజీ గమ్యస్థానంగా పెంచుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సానుకూల పరిణామం నేపథ్యంలో అదే సమయంలో విశాఖలో కొత్తగా ఏర్పాటైన 'ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే సంస్థకు 5,728 కోట్ల విలువైన డేటా సెంటర్ ప్రాజెక్ట్ కోసం భారీగా 60 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడంపై తీవ్ర ఆందోళనలు, అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ భూ కేటాయింపు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఇది విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన బినామీల పేరుతో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు పన్నిన పన్నాగమని ఆరోపిస్తూ ఆయన సోదరుడు, మాజీ ఎంపీ కేశినేని నాని (చిన్ని) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంచలనాత్మక లేఖ రాశారు. ఈ లేఖలో నాని పలు కీలక ఆరోపణలు చేస్తూ, ఈ కేటాయింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేశినేని నాని తన లేఖలో ఉర్సా క్లస్టర్స్ భూ కేటాయింపుపై తీవ్ర అనుమానాలను వ్యక్తం చేస్తూ, పలు కీలక విషయాలను ప్రస్తావించారు. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భూ కేటాయింపులకు కొద్ది వారాల ముందే ఏర్పాటైందని, ఇంత పెద్ద ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన పూర్వానుభవం, విశ్వసనీయత, ఆర్థిక వనరులు కంపెనీకి లేవని నాని తన లేఖలో పేర్కొన్నారు. కేవలం భూమిని దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ సంస్థను ఏర్పాటు చేశారని ఆయన పరోక్షంగా ఆరోపించారు. కంపెనీ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్, ఎంపీ కేశినేని శివనాథ్ కు అత్యంత సన్నిహితుడని, ఇంజనీరింగ్ క్లాస్‌మేట్ అని నాని గుర్తు చేశారు. అంతేకాకుండా గతంలో ప్రజల నుంచి కోట్లు వసూలు చేసి, మోసగించి మూతపడిన ' సెంచరీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్' స్పష్టం చేశారు.

# సుంకాల యుద్ధం భారత్ మాత్రమే కాదు ఆ దేశాలకు లాభమే

**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికా.. బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న చైనా మధ్య మొదలైన వాణిజ్య యుద్ధంతో మేలు ఎవరికి? కీడు ఎవరికి? అన్నదిప్పుడు చర్చగా మారుతోంది. ఈ సందర్భంగా కౌంటర్ పాయింట్ సంస్థ తన రీసెర్చ్ రిపోర్టును బయటపెట్టింది. అమెరికా - చైనా మధ్య వాణిజ్య యుద్ధం కారణంగా అంతర్జాతీయ స్మార్ట్ ఫోన్లు.. ల్యాప్ ట్యాప్ లను ఉత్పత్తి చేసే సంస్థలు తమ ఉత్పత్తి కర్మాగారాలను చైనా నుంచి భారత్ కు తరలించే అంశాల్ని సీరియస్ గా పరిగణలోకి తీసుకుంటున్నాయి. అలా అని భారతదేశమే పూర్తిగా లాభపడుతుందని బావించటం తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే.. భారత్ కంటే కూడా మరికొన్ని దేశాలపై మొబైల్.. ల్యాప్ టాప్.. కంప్యూటర్ల తయారీ సంస్థలు భావిస్తు న్నాయి. ప్రతీకార లారిఫ్ ఉద్రికత్తలు దీర్ఘకాలం సాగితే..




రానున్న రోజుల్లో పరిణామాలు వేగంగా మారనున్నాయి. అంతర్జాతీయ స్మార్ట్ ఫోన్ల మొత్తం ఉత్పత్తిలో చైనా దేశ వాటానే మెజార్టీ. కానీ.. ఇప్పుడున్న పరిస్థితులు కొనసాగితే ఈ దేశ వాటా 2026 నాటికి 55 శాతానికి పడిపోనుంది. 2024లో దీని వాటా 64 శాతం ఉండటం గమనార్హం. అమెరికాకు చెందిన యాపిల్.. కొరియాకు చెందిన శాంసంగ్ తమ ఉత్పత్తుల్ని భారత్ కు కేంద్రంగా ఎంచుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ స్మార్ట్ ఫోన్ల మొత్తం ఉత్పత్తిలో భారత్ వాటా 2026 నాటికి 25-28 శాతానికి చేరుకుంటుందని చెబుతున్నారు. 2024 నాటికి మన దేశ వాటా 18 శాతంగా ఉంది. అంతర్జాతీయంగా ఐఫోన్ల ఉత్పత్తి విలువలో భారత్ ఎగుమతుల విలువ ప్రస్తుతం 20 శాతంగా ఉంది. 2025-26 నాటికి 25 శాతానికి.. 2026-27 నాటికి 35 శాతానికి చేరుకుంటుందని తాజా రిపోర్టు అంచనా వేస్తోంది. ల్యాప్ టాప్.. పీసీల మొత్తంతయారీలో చైనా వాటా 2026 నాటికి 68-70 శాతానికి దిగి వస్తుందని చెబుతున్నారు.

# తిరుమలకు సొంత వాహనంలో జర్నీ



**తిరుమల:** ఏడాది పొడువునా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు భక్తులు ఆసక్తి చూపుతుంటారు. మిగిలిన రోజులతో పోలిస్తే వేసవిలో ఈ జోరు మరింత ఎక్కువగా ఉంటుంది. కారణం.. పిల్లలకు స్కూళ్లు..కాలేజీలు సెలవులు ఉన్న నేప థ్యంలో ఎక్కువ మంది తిరుమల ట్రిప్ కు ప్లాన్ చేస్తుంటారు. తిరుమల జర్నీ వేళలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ కీలక సూచనలు చేశారు. తమ సొంత వాహనాల్లో వచ్చే వారు ఆయన చెప్పిన అంశాల్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో రెండు కార్లు తిరుమలకు వచ్చే క్రమంలో తగలబడిపోయాయి. ఈ సందర్భంగా నిపుణుల నివేదికను అందుకున్న జిల్లా ఎస్పీ.. భక్తుల్ని అలెర్టు చేస్తున్నారు.

## ఏకంగా రూ. 400 కోట్లు మన పేడకు విదేశాల్లో ఇంత డిమాండా



**హైదరాబాద్ :** సాధారణంగా మన రైతులు వారి పొలాలను సారవంతం చేసేందుకు పశువుల పేడను ఎరువుగా ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే ఇప్పుడు ఇదే ఫార్ములాను కువైట్ కు చెందిన అరబ్ షేక్‌లు కూడా నమ్ముతున్నారు. పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్న మన దేశం నుంచి ఏకంగా రూ.400కోట్ల విలువైన ఆవు పేడను వారు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ వారు ఈ పేడను ఎందుకు కొంటున్నారు? దీని వెనుక ఉన్న కారణం తెలుసుకుందాం. మనదేశంలో పశువుల పేడ సహజ ఎరువుగా పరిగణిస్తుంటాం. ఇది నేల పోషక విలువలను పెంచడమే కాకుండా, పంట దిగుబడిని కూడా పెంచుతుంది. తరతరాలుగా భారతీయ రైతులు ఈ సంప్రదాయ పద్ధతినే అనుసరిస్తున్నారు. దీంతో ఇప్పుడు కువైట్‌లోని అరబ్ షేక్‌లు కూడా ఇదే విధానాన్ని పాటించాలని భావిస్తున్నారు. వారు భారతీయ ఆవుల పేడను దిగుమతి చేసుకోవడానికి ప్రధాన కారణం వారి ఖర్జూర పంటల దిగుబడిని పెంచడమే. కువైట్‌లో ఖర్జూర పంటలే ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తి. అయితే, అక్కడి నేల పరిస్థితులు కొన్నిసార్లు ఆశించిన స్థాయిలో దిగుబడిని అందించడం లేదు. దీంతో భారతీయ ఆవుల పేడ సహజమైన ఎరువుగా పనిచేసి, ఖర్జూర చెట్లకు అవసరమైన పోషకాలను అందజేస్తుంది. దీనివల్ల ఖర్జూర పండ్లు పెద్దవిగా, ధిక దిగుబడితో వస్తాయని వారు నమ్ముతున్నారు. అంతే కాకుండా సహజ ఎరువులు వాడడం వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది. మనదేశం నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఆవు పేడను కువైట్ దిగుమతి చేసుకోవడం నిజంగా వింత విషయమే. ఓ వైపు మన రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతుంటే.. మరోవైపు మన దేశంలోని పేడకు విదేశాల్లో ఇంత డిమాండ్ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే, ఈ వార్త మన రైతులకు ఒక కొత్త ఆదాయ వనరుగా మారే అవకాశం కూడా ఉంది. మొత్తానికి, భారతీయ ఆవుల పేడ కువైట్‌లోని కర్జూర పంటలకు బంగారు పంట పడిస్తుందో లేదో చూడాలి.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత మరణానంతరం తొలి ఫోటో విడుదల



**హైదరాబాద్ :** క్రైస్తవ మత గురువు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆరాధ్య దైవం పోప్ ఫ్రాన్సిస్ సోమవారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మరణానంతరం వాటికన్ అధికారులు తొలి ఫోటోను విడుదల చేశారు. ఈ ఫోటోలో పోప్ ఫ్రాన్సిస్ ప్రశాంతంగా నిద్రపోతున్నట్టుగా ఉన్నారు. వాటికన్ అధికారులు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు సంబంధించిన తేదీలను ఇంకా ప్రకటించలేదు. అయితే, శుక్రవారం లేదా ఆదివారం మధ్య అంత్యక్రియలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ విశ్వాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణంపై వాటికన్ అధికారులు అధికారిక ప్రకటన చేశారు. ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ విశ్వాసులకు తీరని లోటని పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ తన జీవితకాలంలో పేదలు, అనగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారు. ఆయన బోధనలు, సందేశాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిని ఇచ్చాయి. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల వివిధ దేశాల అధినేతలు, మత గురువులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉంది.

## ఇన్ స్టాగ్రామ్ మీ వయసును కనిపెట్టేస్తుంది



**హైదరాబాద్ :** ఇన్ స్టాగ్రామ్ వాడుతున్నారా అయితే మీ వయసు గురించి అబద్ధం చెబితే ఇక మీదట కుదరదు. పిల్లలు తమ నిజమైన వయసును దాచిపెట్టి సైన్ అప్ చేస్తున్నారని గుర్తించిన ఇన్ స్టా గ్రామ్ అలాంటి వారిని పసిగట్టేందుకు ఒక పవర్ ఫుల్ ఏఐ టూల్ ను రంగంలోకి దించింది. ఈ టూల్ ఎలా పనిచేస్తుంది? టీనేజర్లను ఎలా గుర్తిస్తుంది లాంటి వివరాలను తెలుసుకుందాం. ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. కొంత కాలంగా ఇన్‌స్టా ఈ ఏఐ టూల్‌ను ఉపయోగిస్తోందని, ముఖ్యంగా టీనేజర్లు తమ వయసును ఎక్కువగా చూపి అకౌంట్ క్రియేట్ చేస్తే వెంటనే ఈ టూల్ అలాంటి వారిని గుర్తించి టీన్ అకౌంట్ గా మారుస్తుందని తెలిపింది. ఈ టీన్ అకౌంట్‌లకు పెద్దల ఖాతాల కంటే ఎక్కువ లిమిట్స్ ఉంటాయి. అపరిచితుల నుండి వచ్చే ప్రైవేట్ మెసేజ్ లను పరిమితం చేయడం, సెన్సెటివ్ కంటెంట్ చూడకుండా ఆంక్షలను విధించడంతో పాటు అప్పటికే ఫాలో అవుతున్న వ్యక్తుల నుంచి మాత్రమే మెసేజ్‌లను రిసీవ్ చేసుకునేలా అకౌంట్ ను మారుస్తుంది. అంతే కాకుండా ఈ ఖాతా యూజర్లు 60 నిమిషాల కంటే ఎక్కువసేపు ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంటే వారికి నోటిఫికేషన్లతో కూడిన హెచ్చరికలను కూడా జారీ చేస్తుంది. రాత్రి 10 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు నోటిఫికేషన్లు ఆగిపోతాయి. అంతేకాకుండా, డైరెక్ట్ మెసేజ్‌లకు ఆటోమేటిక్‌గా రిప్లైలు పంపే 'స్లీప్ మోడ్' ఆప్షన్ కూడా దాని కదే యాక్టివేట్ అవుతుంది. టీన్ ఖాతాలకు సంబంధించిన ఈ సమాచారాన్ని వారి తల్లిదండ్రులకు కూడా నోటిఫికేషన్ల రూపంలో పంపి వారు తమ పిల్లలతో ఏ విధంగా సంభాషణలు జరుపవచ్చన్న విషయాలను కూడా మెటా తెలుపుతుంది. సోషల్ మీడియా పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయనే విమర్శలు పెరుగుతున్న నేపథ్యంలో, పిల్లలను సురక్షితంగా ఉంచాలనే డిమాండ్ల చేపట్టింది.

## సీతారామాంజనేయులు అరెస్టుపై రఘురామ ప్రశ్న



**ముంబై:** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో మాజీ ఇంటెలిజన్స్ ఛీఫ్, ఐపీఎస్ పీఎస్సార్ ఆంజ నేయుల్ని పోలీ సులు అరెస్టు సంచలనంగా మారింది. ఇవాళ హైదరాబాద్ లో అరెస్టు చేసిన సీతారా మాంజనేయుల్ని పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు. జెత్వానీ కేసులో పీఎస్సార్ ఆం జనేయుల్ని అరెస్టు చేయకుండా వదిలేయడంపై విమర్శలు వినిపిస్తున్న వేళ ఇవాళ చోటు చేసుకున్న పరిణామం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు స్పంది స్తున్నారు. ఇదే క్రమంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పందించారు. ఉదయం 9 గంటలకు టీవీల్లో ఓ శుభవార్త విన్నానని రఘురామ తెలిపారు. అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పీసీబీ అధికారిగా, ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా అనైతిక కార్యక్రమాల్లో జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తిగా సార్ధక నామధేయుడిగా పీఎస్సార్ ఉన్నారని రఘురామ తెలిపారు. ముందుగా తనపై దాడి, ఆ తర్వాత జత్వానీ కేసుల్లో పీఎస్సార్ కీలకంగా ఉన్నారన్నారు. తనపై దాడి చేసిన కేసులో పీఎస్సార్ ఏ2గా ఉన్నారని, పీఎస్సార్ వ్యూహకర్త అని, పీవీ సునీల్ కుడా వెధవ పనులు చేయడంలో ముందుంటాడన్నారు. వీరిద్దరూ తనపై దాడికి వ్యూహరచన చేశారన్నారు ఇప్పుడు జత్వానీ కేసులో సీతారామాంజనేయుల్ని అరెస్టు చేశారన్నారు. అరెస్టు చేసినప్పుడు రఘురామ కేసులోనూ ఆయన ఏ2గా ఉన్నారని అంతా చెప్తున్నారన్నారు. పీఎస్సార్ అరెస్టు తర్వాత చాలా మంది తనకు వచ్చిందని తెలిపారు.

## ఐఐటీ ఐఐఎం డిగ్రీల రేంజ్ ఏంటో తెలిసింది



**ముంబై:** భారతదేశంలోని ఉన్నత విద్యాసంస్థలైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీలు) , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్స్ (ఐఐఎంలు) అందించే డిగ్రీలకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉం టుంది.. కేవలం డిగ్రీలు కాకుండా, వ్యక్తిగత నైపుణ్యాలు, అనుభవం, ఆచరణాత్మక జ్ఞానం మాత్రమే కెరీర్ విజయానికి కీలకం అనే వాదన ఒకవైపు, అగ్రశ్రేణి సంస్థల నుండి పొందిన డిగ్రీలు ప్రత్యేకమైన అవకాశాల ద్వారాలను తెరుస్తాయనేది మరోవైపు. ఈ నిరంతర చర్చకు తాజాగా ముంబైలో జరిగిన ఒక సంఘటన మళ్లీ ఊపునిచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ముంబైకి చెందిన బ్రాండింగ్ సంస్థ 'విరలైజ్ మీడియా' వ్యవస్థాపకురాలు సాక్షి జైన్, తన స్నేహితురాలి ఇంటర్న్‌షిప్ అనుభవాన్ని వివరిస్తూ లింక్డ్ఇన్‌లో చేసిన ఒక పోస్ట్ ఈ చర్చకు కేంద్రబిందువుగా మారింది. ఐఐఎం కలకత్తాలో చదువుతున్న పోస్ట్‌లో పేర్కొన్నారు.

# బెంగాల్ లో హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన ఎన్ బి ఎం ఐ

**రాష్ట్రపతి పాలన విధించాల్సిన అవసరం ఉంది ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్**



**మేడ్చల్:**పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన నేషనల్ బంజారా మిషన్ ఇండియా (ఎన బి ఎం ఐ) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, ఆ రాష్ట్రంలో రాక్షస పాలనకు తెరదించి రాష్ట్రపతి పాలనను విధించాలని డిమాండ్ చేశారు.బెంగాల్ లో జిహాదీల హింస హద్దులు దాటి, మానవత్వాన్ని మరిచిపోయే స్థాయికి చేరింది. చిన్నపిల్లలని కూడా విడిచిపెట్టకుండా కత్తులతో దాడి చేసి, చంపడమేంటీ దారుణం? ఇలాంటి పాశవికమైన దాడులకు పాల్పడే నరరూప రాక్షసులపై కఠిన చర్యలు తీసుకుని, ఉరిశిక్ష వరకూ తీసుకురావాల్సిన అవసరం ఉంది," అని రవి రాజ్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని సాకుగా చూపుతూ హిందువులపై ఉగ్రవాదులు సాగిస్తున్న దాడులను మమతా బెనర్జీ ప్రభుత్వం నిశ్చలంగా చూస్తూ ఉండటం బాధాకరమన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు లోబడి ప్రజల ప్రాణాలను తక్కువగా అంచనా వేయడం గట్టిగా ఖండిం చారు.ఇది కేవలం హింస కాదు. ఇది హిందువులపై జరిగిన ఉద్దండమైన మారణకాండ. కాశ్మీర్ తరహాలో హిందువుల ఊచకోత సాగుతోంది. తమ ఇళ్లను, బాలబాలికలను వదిలి పారిపోవాల్సిన పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. ఇప్పటికైనా కేంద్రం జోక్యం చేసుకొని రాష్ట్రపతి పాలన విధించాలి," అని డిమాండ్ చేశారు.ఎన బి ఎం ఐ తరఫున దుర్మార్గులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని రవి రాజ్ రాథోడ్ తెలిపారు.

# న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం...



**సిద్దిపేట:**నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2025 పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి న్యూ జనరేషన్ కళాశాల విద్యార్థులు మరో మారు విజయకేతనం ఎగురవేశారు...ఫలితాల్లో...ప్రథమ సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ విభాగం నందు 500 మార్కులకు గాను చెని బిందు శ్రీ 479 మార్కులు , కోణం శృతి 469 మార్కులు మరియు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగం నందు చెరుకు భవ్య 471 మార్కులు , పిల్లి స్నేహ రితిక 459 మార్కులు && కంప్యూటర్ సైన్స్ విభాగం నందు 500 మార్కులకు గాను 475 మార్కులు ఇప్ప హారిక మరియు పెర్న మనీష ,470 మార్కులు కడమంచి అంజలి...మరియు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ విభాగంలో జక్కుల అజయ్ 417 మార్కులు, నీల రాకేష్ 408 మార్కులు సాధించి విజయ దుందుభి మ్రోగించారు...ఫలితాల్లో...సంచలనం...సంచలనం...సంచలనం...ద్వితీయ సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగం నందు 1000 మార్కులకు గాను అమరం దీప్తిక 979 మార్కులు సాధించి జిల్లా స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది... మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ విభాగం నందు 1000 మార్కులకు గాను పెరుమాండ్ల శివాని 963 , బద్దిగారి ప్రణయ 947 మార్కులు మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం నందు 1000 మార్కులకు గాను 916 మార్కులు అరుముల గాయత్రి మరియు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ విభాగంలో 1000 మార్కులకు గాను బండోజు మణికంఠ 949 మార్కులు సాధించి విజయ దుందుభి మ్రోగించారు... కళాశాల డైరెక్టర్ భవాని మేడమ్ ప్రిన్సిపాల్ మురళీధర్ గారు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు... ఇంతటి ఘన విజయం సాధించుట కృషి చేసిన కళాశాల లెక్చరర్లకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు..

# రాయికోడ్ మండల విద్యాధికారి పదవీ విరమణ మహోత్సవం





**రాయికోడ్:**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో గల నాగ్వార్ గ్రామ శివారులోని పట్లోళ్ల ఫంక్షన్ హాల్ లో రాయికోడ్ మండల విద్యాధికారి గా విధులు నిర్వహించి అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లుగా పని చేస్తున్న అంజయ్య పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన డిఈఓ జిల్లా స్థాయి మరియు మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు అంజయ్య దంపతులను శాలువా పూలమాలల తో సన్మానించారు.ఈ సందర్భంగా డి ఈ ఓ వెంకటేశ్వర్లు, డీసిఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మాజీ జెడ్ పి టి సి సభ్యుడు మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిగా అంజయ్య సుమారు 36 సంవత్సరాలు పనిచేసి అనంతరం మండల విద్యాధికారిగా సుమారు సంవత్సరం కాలం పాటు సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఎక్కడ పనిచేసిన వారు అంకితభావం తో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారాని కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి రిటైర్మెంట్ జీవితము సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో భాస్వరజ్ పాటిల్, సుభాష్ పాటిల్, శాంతకుమార్ పాటిల్, మహంకాళి, పండరీ, శ్రీకాంత్ రాజ్ కుమార్, మక్సూద్, విఠల్ రెడ్డి, నవీన్, ప్రవీణ్ పాటిల్, లక్ష్మణ్, క్రిష్ణ, ప్రసాద్, తుకారం, నడిమీదొడ్డి రాజు, పాండు, ప్రవీణ్, శేఖర్, ఫషియోద్దిన్, సల్లవుద్దీన్, దత్తు తదితరులు పాల్గొన్నారు..

# నందీశ్వర స్వామికి విశేషపూజ



**శ్రీశైలం ఏప్రిల్ 22 :**లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోష కాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ,ఫలోదకాలతోహరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది..

# మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ.. గుండెకు మ్యాగ్జిమం హామీ!

పెద్ద కోత లేకుండా చిన్నపాటి రంధ్రంతో గుండెకు చేసే శస్త్రచి కిత్స విధానాన్నే మినిమల్లీ ఇన్వేసివ్ హార్ట్ సర్జరీ అంటారు. ఇంకా వివరంగా చెప్పాలంటే గుండె శస్త్రచికిత్సలో ఛాతీలోని ఎముకను కత్తిరించకుండా చిన్నపాటి రంధ్రంతో శస్త్రచికిత్సను పూర్తిచేస్తా రన్నమాట.అందుకే దీన్ని మినిమల్లీ ఇన్వేసివ్ హార్ట్ సర్జరీ, కీహోల్ హార్ట్ సర్జరీ అని కూడా పిలుస్తారు. ఈ పద్ధతిలో ఛాతీ భాగంలో ఒకటి లేదా రెండు రంధ్రాలు చేస్తారు. చిన్న కెమెరాలు, రోబోటిక్ పరికరాలు, ఇతర సర్జరీ సాధనాలను చిన్నపాటి రంధ్రా ల ద్వారా పక్కటెముకల మధ్య ఉన్న గుండె దగ్గరికి పంపిస్తారు.

**ఓపెన్ హార్ట్ సర్జరీ అంటే**

సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ అనేది ప్రామాణిక విధానం. ఈ పద్ధతిలో ఛాతీ మధ్యభాగంలో ఎముకను కత్తిరిస్తారు. దీన్ని వైద్య పరిభాషలో 'స్టెర్నోటమీ' అంటారు. దీనివల్ల వైద్యులు గుండెను నేరుగా తమ కళ్లతో స్పష్టంగా చూడగలుగుతారు. అందుకే దీనికి ఓపెన్ హార్ట్ సర్జరీ అనే పేరు వచ్చింది. సాధారణంగా, స్టెర్నోటమీ కోతలు ఎనిమిది నుంచి పది అంగుళాల పొడవు ఉంటాయి. అంటే ఛాతీ భాగంలో 10 నుంచి 15 సెంటీమీటర్ల వ్యాసార్థం మేరకు కోత పెట్టాల్సి ఉంటుంది.

**కీహోల్ హార్ట్ సర్జరీ**

కీహోల్ హార్ట్ సర్జరీలో భాగంగా తొలుత ఛాతీ భాగంలో 5 నుంచి 6 సెంటీమీటర్ల రంధ్రం చేస్తారు. ఈ రంధ్రాన్ని వైద్య పరి భాషలో 'వర్కింగ్ పోర్ట్' అంటారు. ఇందులోంచే సర్జరీ చేస్తారు. ఈ వర్కింగ్ పోర్ట్ పక్కనే పక్కటెముకల మధ్య అదనంగా మరో 2 నుంచి 4 సెంటీమీటర్ల చిన్నపాటి రంధ్రం చేస్తారు. ఈ చిన్న పాటి రంధ్రాన్ని మినీథొరాకొటమీ అంటారు.కీహోల్ హార్ట్ సర్జరీ ప్రక్రియలో భాగంగా వర్కింగ్ పోర్ట్ నుంచి థొరాకోసోప్ అనే సన్నటి పొడవైన ట్యూబ్‌ను గుండె దగ్గరికి పంపిస్తారు. అనం తరం మినీథొరాకొటమీ రంధ్రంలోంచి టెలిస్కోప్, రోబోటిక్ చేతు లను పంపిస్తారు. ఇలా పంపిన టెలిస్కోప్ ద్వారా గుండెలో ఉన్న సమస్యను మానిటర్‌లో స్పష్టంగా చూస్తూ, వర్కింగ్ పోర్ట్ ద్వారా పంపిన థొరాకోస్కోప్ ద్వారా శస్త్రచికిత్స జరుపుతారు. ఈ సర్జరీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. కొన్ని క్లిష్టమైన పరిస్థితుల్లో ఇంకొంచెం ఎక్కువ సమయం పట్టవచ్చు.

**గుండెలో రంధ్రం మూసివేసే విధానం**

గుండె బయట ఉండే 'పెరికార్డియం' అనే పొర గుండెకు రక్షణ కవచంగా ఉంటుంది. అయితే, పుట్టుకతోనే గుండెకు రంధ్రం ఉన్న రోగులకు కీహోల్ హార్ట్ సర్జరీ పద్ధతిలో భాగంగా గుండె బయట ఉన్న 'పెరికార్డియం' లోంచి చిన్నముక్కను తీసుకుని గుండెకు ఉన్న రంధ్రాన్నిమూసివేస్తారు.

**వాల్వ్ రిపేర్**

గుండె వాల్వ్ (కవాటం)కు మరమ్మతు అవసరమైతే%ొ% కీహోల్ పద్ధతిలోనే దెబ్బతిన్న వాల్వ్‌కు కుట్లు వేస్తారు. అదే వాల్వ్‌ను రీప్లేస్ చేయాల్సి వస్తే దాన్ని పూర్తిగా కత్తిరించేసి, కృత్రిమ వాల్వ్‌ను అమరుస్తారు. ఈ సర్జరీని పిల్లలు, పెద్దల్లో కూడా చేయవచ్చు.

**కీహోల్ ఓపెన్ హార్ట్ మధ్య భేదం**

ఓపెన్ హార్ట్ సర్జరీలో ఛాతీ భాగంలో ఉన్న ఎముకను కత్తిరించాల్సి ఉంటుంది. అందుకోసం ఛాతీపై వైద్యులు కనీసం 10 నుంచి 15 సెంటీమీటర్ల మేర కోత పెడతారు. దీనివల్ల తీవ్రమైన నొప్పితో ఎక్కువ రోజులు గడపాల్సి ఉంటుంది. అదే కీహోల్ పద్ధతిలో అయితే ఛాతీ భాగంలో ఎముకను కత్తిరిం చాల్సిన అవసరం ఉండదు. పెద్ద కోత పెట్టాల్సిన అవసరమూ పడదు. కేవలం పక్కటెముకల (రిబ్స్) మధ్యలో చిన్నపాటి రంధ్రం చేసి థొరాకోస్కోపి ద్వారా సర్జరీ చేస్తారు. ఓపెన్ పద్ధతిలో అయితే గుండె సమస్యను నేరుగా వైద్యులు కంటితో చూస్తూ సర్జరీ చేయాల్సి ఉంటుంది. కీహోల్ పద్ధతిలో చిన్నపాటి రంధ్రం ద్వారా పంపిన టెలిస్కోప్ ద్వారా మానిటర్‌లో చూస్తూ సర్జరీ చేస్తారు.

**కీహోల్‌తో ప్రయోజనాలు**

ఓపెన్ సర్జరీలో రోగిని వారం నుంచి 10 రోజుల తర్వాత డిశ్చార్జ్ చేస్తారు. ఇందులో ఎముకను కత్తిరించడం వల్ల అది అతుక్కోవడానికి 2 నుంచి 3 నెలల సమయం పడుతుంది. అప్పటివరకు బరువులు ఎత్తకూడదు. డ్రైవింగ్ చేయకూడదు. ఓపెన్‌లో అయితే ఛాతీ భాగంలో మరక కనిపిస్తుంది. ఇది మహిళలకు కొంత ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. ఇందులో రక్తస్రావం అధికంగా ఉండటం వల్ల రోగికి రక్తం అవసరం కూడా ఎక్కువగానే ఉంటుంది. వెంటిలేటర్ కూడా ఎక్కువ సమయంపాటు అవసరమవుతుంది.కీహోల్ పద్ధతిలో చేసే గుండె శస్త్రచికిత్సలో అయితే రోగి త్వరగా కోలుకుంటాడు. కేవలం 4-5 రోజుల్లోనే డిశ్చార్జ్ చేస్తారు.ఈ పద్ధతిలో ఎముకను కత్తిరించరు. కాబట్టి, 15 రోజుల్లోనే అన్ని రకాల పనులు చేసుకోవచ్చు. బరువులు ఎత్తడం, డ్రైవింగ్ చేయడం వంటి పనులు కూడా చేసుకోవచ్చు.కీహోల్‌లో పద్ధతిలో సర్జరీ చేసిన మరక కూడా కనిపించదు. ముఖ్యంగా మహిళలకు ఈ మరక సమస్య నుంచి విముక్తి లభిస్తుంది.ఈ పద్ధతిలో రక్తస్రావం తక్కువగా ఉండటం వల్ల రక్తం అవసరం కూడా తక్కువగానే ఉంటుంది.వెంటిలేటర్ అవసరం కూడా ఓపెన్ హార్ట్ సర్జరీతో పోలిస్తే తక్కువగానే ఉంటుంది.

# నవ వధువుకు పుస్తె మట్టెలు బహూకరణ



**/సిద్దిపేట జిల్లా:**వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయమని క్లబ్ నేతలు తెలిపారు. సిద్దిపేట వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బెజగాం లిఖిత్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో సిద్దిపేట రేణుక నగర్ కు చెందిన నిరుపేదలు గోవిందారాం మమత కీర్తిశేషులు కనకయ్య దంపతుల కూతురు కీర్తన వివాహానికి పుస్తె మట్టెలు,చీర గాజులు బహుకరించారు.ఈ సందర్భంగా డిస్టిక్ సపోర్టింగ్ ఆఫీసర్ చింత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిద్దిపేట క్లబ్ వాళ్ళు చాలా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని, ముఖ్యంగా ఆడపిల్లల వివాహానికి వారికి అవసరమైన విధంగా ఇలాంటి కార్యక్రమాలు కాకుండా బియ్యం పంపిణీ,పెన్షన్ పంపిణీ,వృద్ధాశ్రమల్లో అన్నదానాలు లాంటి కార్యక్రమాలు చేస్తూ జిల్లాస్థాయిలో మంచి పేరు తెస్తున్నందుకు వారి కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ.. దాత కుటుంబ సభ్యులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ అర్వపల్లి హరికిరణ్, మూడు క్లబ్బుల పిఎస్టీలు మురంశెట్టి కుమార్, చిగుళ్ళపల్లి మంజుల, ఎర్రం శివశంకర్, సత్యనారాయణ, ధనలక్ష్మి, రమేష్, ప్రశాంత్, శ్రీలత, శ్రీనిక, స్వప్న, భాస్కర్, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం..కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి -కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు వహీద్ ఖాన్**



**సిద్దిపేట జిల్లా:** కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తన వంతు కృషి చేస్తారని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు వహీద్ ఖాన్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఇరవై ఎనిమిది వార్డ్ లో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వార్డ్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సాధించిన విజయాలను తెలియజేశారు. ఎస్ సి వర్గీకరణ, పేదలకు అందిస్తున్న సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల రుణాలు, భూభారతి, రైతు రుణ మాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, బీసీ కమిషన్ ఏర్పాటు, రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు ఐదు వందలు రూపాయల బోనస్ పలు సంక్షేమ పథకాలను వివరించారు.

# వ్యాన్ లోయలో పడి 16 మంది మృతి

**కరాచీ:** దక్షిణ పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బస్సు లోయలో పడింది. ఈ ఘటన లో 16 మంది మరణించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. సుమారు 30 మంది గాయపడ్డారు. సింధు ప్రావిన్సులోని జామ్‌షోరో జిల్లాలో ఈ దుర్ఘటన జరిగింది. అతి వేగంతో వెళ్తున్న డ్రైవర్.. బస్సును అదుపు చేయలేకపోయినట్లు తెలుస్తోంది. స్పాట్‌లోనే 16 మంది ప్రాణాలు కోల్పోయారు.పంజాబ్ ప్రావిన్సులోని కొల్హి తెగకు చెందిన వ్యక్తులు సింధు ప్రావిన్సుకు వెళ్తున్నారు. పోలీసులు, రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రికి తరలించారు. బలోచిస్తాన్‌లో గోధుమ పంట కోత తర్వాత కార్మికులు తమ స్వస్థలానికి తిరిగి వెళ్తున్న సమయంలో బస్సు ప్రమాదానికి గురైంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. గాయపడ్డవారిలో చాలా మంది ఆరోగ్యం విషమంగా ఉన్నది.

# మీ దంతాలపై ఉండే పాచి, గార, పసుపుదనం పోవాలంటే.. ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..



నలుగురిలోకి వెళ్లినప్పుడు దంతాలు పసుపు రంగులో లేదా గార పట్టి ఉంటే చూసేందుకు అసహ్యంగా ఉంటుంది. ఆ బాధను అనుభవించే వారికే తెలుస్తుంది. దీంతో కొందరు అందరిలోనూ కలిసేందుకు వెనుకడుగు వేస్తుంటారు. దంతాలు సరిగ్గా లేకపోతే ఆత్మన్యూనత భావం కూడా వస్తుంది. అదో రకంగా ఫీల్ అవుతుంటారు. అయితే పలు రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే మీ దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. పసుపు రంగులో ఉండే మీ దంతాలు తెల్లగా మారుతాయి. అలాగే దంతాలపై ఉండే పాచి, గార కూడా పోతాయి. దంతాలు, చిగుళ్లపై ఉండే ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. మీ దంతాలు తెల్లగా మారాలంటే అందుకు ఎలాంటి చిట్కాలను పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం.బేకింగ్ సోడా..దంతాలను తెల్లగా మార్చేందుకు బేకింగ్ సోడా అద్భుతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడాను కాస్త తీసుకుని అందులో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీరు రోజూ వాడే టూత్‌పేస్ట్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేస్తుండాలి. దీంతో దంతాలపై ఉండే పాచి, గారతోపాటు పసుపు దనం పోతుంది. దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. బేకింగ్ సోడాతో కొబ్బరినూనెను కలిపి వాడుతున్నా ప్రయోజనం ఉంటుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలించి నోటి దుర్వాసనను తగ్గించేందుకు కూడా ఈ చిట్కా పనిచేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను తీసుకుని దాన్ని నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు బాగా పుక్కిలిస్తూ ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో నూనెను బాగా అన్ని మూలలకూ తిప్పుతూ పుక్కిలించాలి. ఇలా తరచూ చేస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలలో ఇరుక్కునే ఆహార వ్యర్థాలు బయటకు పోతాయి. దంతాలపై ఉండే పసుపు దనం పోయి తెల్లగా మారుతాయి పసుపు..పసుపును కొద్దిగా తీసుకుని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. దాన్ని టూత్ బ్రష్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి. నీళ్ల స్థానంలో కొబ్బరినూనెను కూడా ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమాన్ని వాడుతుంటే దంతాలపై ఉండే పాచి, గార పోతాయి. పసుపుదనం తగ్గి దంతాలు తెల్లగా మారుతాయి. అలాగే నోటి దుర్వాసన తగ్గుతుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చిగుళ్ల వాపులను తగ్గిస్తాయి. దీంతో చిగుళ్ల నుంచి అయ్యే రక్త స్రావం తగ్గుతుంది. అలాగే దంతాలను తెల్లగా మార్చడంలో అరటి పండు తొక్క కూడా బాగానే పనిచేస్తుంది. అరటి పండు తొక్కను తీసుకుని దాని లోపలి వైపును దంతాలపై సున్నితంగా మర్దనా చేసినట్లు రుద్దాలి. ఇలా రోజూ చేస్తుంటే దంతాలపై ఉండే పసుపుదనం పోతుంది. దంతాలు తెల్లగా మారి మిలమిలా మెరుస్తాయి. అలాగే నోటి దుర్వాసన తగ్గుతుంది.నిమ్మరసం..బేకింగ్ సోడా, హైడ్రోజన్ పెరాక్సైడ్ మిశ్రమాన్ని టూత్ బ్రష్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి తరువాత నోటిని నీళ్లతో శుభ్రం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది. అలాగే నిమ్మరసం, బేకింగ్ సోడా మిశ్రమాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమంతోనూ దంతాలను తోముకోవచ్చు. అన్ని రకాల దంత సమస్యలు తగ్గుతాయి. అయితే ఈ చిట్కాలను పాటించినా ఎలాంటి ఫలితం లేకపోతే కచ్చితంగా డెంటిస్ట్‌ను సంప్రదించాలి. వారు మీ సమస్యకు మూల కారణం కనిపెట్టి అందుకు తగిన విధంగా చికిత్సను అందిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రపంచ ధరిత్రీ దినోత్సవం






**వరంగల్ జిల్లా స్టాఫ్ :**ఏప్రిల్ 22 - 2025 పురస్కరించుకుని 66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు ధరిత్రీ దినోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు కర్ణ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా నేలతల్లి రుణం తీర్చుకోలేము ఒక్క మొక్కను నాటి పుడమి తల్లి ఆయుష్షను పెంచుదాం అని చెబుతూ ఈ సంవత్సరము ధరిత్రీ దినోత్సవం 2025 మన శక్తి మన గ్రహం అనే అంశం మీద 2030 నాటికి మనము పరి శుభ్రమైన విద్యుత్తును మూడు రెట్లు పెంచేలా పునరుత్పాదక శక్తి చుట్టూ అందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి పిలుపు నిచ్చింది భూమిపై విచ్చల విడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ పదార్థములు మరియు అడవుల నరికివేత వలన వాతావరణంలో క్లోరోఫ్లోరో కార్బన్లు పెరిగి గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి విపరీతమైన భూతాపం పెరిగి మానవ జీవనం తో పాటు పశు పక్షాదులు ఇతర ప్రాణులు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంగా 1970 వ సంవత్సరం నుండి ఐక్యరాజ్యసమితి వాళ్లు ప్రతి సంవత్సరము ఏప్రిల్ 22 వ తేదీని ధరిత్రి దినోత్సవం గా నిర్వహించాలని నిర్ణయించడం 195 దేశాలు ఈ కార్య క్రమంలో భాగస్వామ్యం కావడం జరుగుతున్నది ప్రస్తుతము అడవులు అంతరించి పోవడం ప్రజలు విచ్చల విడిగా ప్లాస్టిక్ వినియోగించడం గ్లోబల్ వార్మింగ్ పెరిగి వాతావరణ అసమ తౌల్యం ఏర్పడి అనేక ఆరోగ్య సమస్యలు డిహైడ్రేషన్ రోగములు విష జ్వరాలు చర్మ క్యాన్సర్ల తో తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతున్నది అంతేకాకుండా ఈ భూతాపం పెరిగి గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వలన ఓజోన్ పొరకు రంధ్రం ఏర్పడి సూర్యుడు నుండి వచ్చే అతి నీలలోహిత కిరణములు భూమిపై ప్రసరించి అనేక జీవరాశు లకు ప్రమాదం ఏర్పడుతున్నది కాలచక్రం మారి అకాల వర్షములు తుఫానులు భూకంపములు ఏర్పడుతున్నాయి దీని వలన ప్రపంచ దేశాలు ఆర్థికంగా నష్టపోయి పంటలు పండక ఆహార కొరత ఏర్పడే ప్రమాదమున్నది కావున మనందరం సమిష్టిగా మనం నివసిస్తున్న ఈ భూమిని కాపాడు కోవడానికి ఈ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపు నిచ్చినారు. మన పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఎన్జిసి ఆధ్వర్యంలో గత 26 సంవత్సరములుగా పర్యావరణ పరిరక్షణకు గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి చెట్లను నాటి వాటిని సంరక్షిం చడం ప్రజలకు కల్పించడానికి కర పత్రములు ర్యాలీల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా పాఠశా ల విద్యార్థులు మాస్కులు ధరించి ప్లాస్టిక్ భూతం నిర్మూలిం చుటకు ప్లాస్టిక్ సీసాలతో హారము మెడలో ధరించి బ్యానర్ల ద్వారా ప్రదర్శన నిర్వహించడం జరిగినది. మనకు మూలాధార మైన భూమాతను కాపాడడానికి పరిశుభ్రంగా ఉంచడానికి పశువులు పక్షులు, జంతువులు మనం ఆరోగ్యకం మైన జీవితం కోసం చెట్లను నాటుదామని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ పి. వెంకటేశ్వర్లు ఈ ప్రవీణ్ అచ్యుత్ రెడ్డి వై. అరుణ సిహెచ్ సంధ్య, సుచిత్ర, సరిత, సబిహా, ప్రవళిక, మౌనిక, జి సంధ్య, లావణ్య, సుధారాణి, పాల్గొన్నారు.

# భూ భారతి-కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది..




## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు

**ఖమ్మం జిల్లా:**రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధ పాలెం మండలానికి సంబంధించి భూ భారతి -కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్య లు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు రైతుల విషయంలో ప్రభు త్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పు డు రికార్డును మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు. ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించిన... ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి...





**తిరుపతి జిల్లా:**చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమంబ్లాక్ కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు, కూటమి నాయకులు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పులివర్తి సుధారెడ్డి మహిళలలో చైతన్యం తేవడానికి, వారి ఆర్థిక అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదప డుతుంది గత వైసిపి పాలనలో మహిళలు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీలలో అభివృద్ధి పరుగులు పెడుతుంది కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మరెన్నో అభివృద్ధి కార్యక్రమా లకు ప్రతిపాదనలు పంపాం మమ్మల్ని మా కుటుంబాన్ని నమ్మి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ మెజారిటీ అందించిన ప్రతి కార్యకర్తకు మేము రుణపడి ఉంటాంమన కార్యకర్తలు జోలికి వస్తే ఎవరిని వదలం కార్యకర్తలకు అండగా మేముంటాం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి పంచాయతీలో నిర్వహిస్తున్నాంప్రభుత్వ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిద్దాం: పులివర్తి సుధా రెడ్డి ఇప్పుడు ఎన్నికలు ఏమీ లేవు... నేను ప్రచారానికి రాలేదు... మీ సమస్య లు తెలుసుకొని... వాటిని తీర్చడానికి నా ఈ ప్రయత్నంమా పేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే... మా దృష్టికి తీసుకురండి ప్రభుత్వ అధికారులు, పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబా టులో ఉండి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించండి

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన సోమారంపేట గ్రామస్తులు



**మానకొండూర్ తేదీ 23 ఏప్రిల్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామస్తులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి సోమారంపేట గ్రామ అభివృద్ధి కోసం నిధులు కావాలని వినతి పత్రం అందజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు దుద్దెడ రాజు, బిజెపి నాయకులు మాజి సర్పంచ్ కాచం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కందారం వెంకటచారి, కాచం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి ఘటించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్



**సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట జిల్లా పోలీస్‌రోడ్డు ప్రమాదంలో మరణిం చిన కానిస్టే బుల్ రాంబాబుద కుటుంబాన్ని పోలీసుశాఖ అన్ని విధాల ఆదుకుం టుంది. ఈ సంఘటన చాలా బాధా కరం. నరసింహ ఐపి ఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా. సోమవారం రోజు రాత్రి మునగాల పోలీస్ స్టేషన్ పరిధి ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి ప్రభుత్వ హాస్పిటల్ నందు పూలమాలవేసి పోలీస్ శాఖ తరపున ఘనంగా నివాళులర్పించారు, రాంబాబు మరణించడం చాలా బాధాకరం అన్నారు. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా, పోలీసు శాఖ ద్వారా రావలసిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను, ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తాం అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలి, విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని, విశ్రాంతి అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని అన్నారు. రాత్రి వేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిది అన్నారు. పోలీసు సిబ్బంది అందరూ సాలరీ బ్యాంక్ అకౌంట్ కు పోలీస్ సాలరీ ప్యాకేజీ తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుని బంధువులు పాల్గొన్నారు

# సాధారణ దుస్తువుల్లో ఉండి పోలీసు అని పేరు చెప్పి వాహనాలు తనిఖీ చేస్తూ డబ్బులు అడిగితే పిర్యాదు చేయాలి



**ఖమ్మం జిల్లా:**ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పోలీసులు యూనిఫాంలో ఉండి వాహన తనిఖీలు నిర్వహిస్తారు. సివిల్ డ్రెస్ లో పోలీసులమంటూ వాహనాలు ఆపే ప్రయత్నం చేసిన, తనిఖీలు చేసిన ఇలాంటి వారి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేస్తూ డబ్బులు వసూలు చేసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్ లో వాహనాలు తనిఖీ చేయరు అన్నారు, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు కాకి యూని ఫామ్ ధరించి వాహనాలు తనిఖీలు చేస్తారని తెలిపారు. సాధారణ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన, డబ్బులు, విలువైన వస్తువులు అడిగితే వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి, వెంటనే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు.

# ఫాక్స్ లింక్ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన తలపా దామోదరం రెడ్డి



. **శ్రీకాళహస్తి నియో జకవర్గం:**రేణిగుంట మం డలం, మర్రిగుంట సర్కిల్ నందు జరిగిన బస్సు ప్రమాద క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. దామోదరం రెడ్డి మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి ట్రాక్టర్లు తప్పించబోయి ప్రమాదానికి గురైన బస్సు నందు సుమారు 40 నుంచి 45 మంది గాయాల పాలయ్యారు అని తెలిసి హుటాహుటిన బాలాజీ ఆసుపత్రి మరియు అమర హాస్పిటల్ నందు క్షతగాత్రులను సందర్శించి అమరా హాస్పిటల్ నందు క్షతగాత్రుల కు అందుతున్నటువంటి మెరుగైన వైద్యానికి అమర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల ఉపాధ్యక్షులు నరసింహ, నగేష్, తేజ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటివరకు వాహనాలు పోగొట్టుకున్న వాహనదారులు వాటి డాక్యుమెంట్స్ ఎస్పీ కార్యాలయంలో చూపించి వాహనాలు తీసుకెళ్లాలి



మెదక్ ఏప్రిల్ 22 మంగళవారం రోజున మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ .ఉదయ్ కుమార్ రెడ్డి అబండోనెడ్ /అంకులయిమేడ్ అన్నోన్ ప్రాపర్టీ కింద జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి (239 లో టూ వీలర్స్ 224, త్రీ వీలర్స్-09, ఫోర్ వీలర్స్-06) వాహనాలను 102 %జీబ్రీఖ% లో కేసు నమోదు చేసి జిల్లా పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్లలో వాహనాలను జిల్లా పోలీసు కార్యలయం వద్ద భద్రపర్చిన వాహనాలను యజమానులు ఎవరైన గుర్తుపట్టినచో సంబంధిత దాక్యుమెంట్లు తీసుకొనివచ్చి అధికారులకు చూపించి వాహనాలు తీసుకొని వెళ్లాలి మెదక్ జిల్లా పోలీస్ శాఖ అధికారిక ఫేస్బుక్, ట్విట్టర్ లలో వాహనాల వివరాలు పొందుపరచడం జరిగింది. వాహనాల యజమానులు 6 నెలల్లోగా ధ్రువపత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్ళవచ్చు జిల్లా ఎస్పీ .ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో వాహనాల తనిఖీలల్లో గుర్తుతెలియని వ్యక్తులు వదిలివెళ్లిన అన్నోన్ ప్రాపర్టీ కింద వదిలివెళ్లిన (239) వాహనాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్స్టేషన్లలో 102 సిఆర్పిసిలో కేసులు నమోదు చేసి సంబంధిత వాహనాలను జిల్లా పోలీసు కార్యలయం వద్ద భద్రపరచడం జరిగిందని 10-04-2025 నుండి (06) నెల లోపు వాహన యజమానులు ఎవరైనా వాహనాలను గుర్తుపట్టినచో వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ కలిగి వున్న లేదా ఆన్లైన్ డాక్యుమెంట్లు ఉన్నా మరియు వాహన యజమానులు చనిపోయినా వారి కుటుంబ సభ్యులు వచ్చి వాహనాలను గుర్తించి సంబంధిత డాక్యుమెంట్లను జిల్లా నోడల్ అధికారి అడిషనల్ ఎస్.పి ఎస్.మహేందర్ కి 8712657901, రిజర్వ్ ఇన్స్పెక్టర్/ఆర్ఐ 8712657911, సంప్రదించి వాహనాల డాక్యుమెంట్లు చూపించి వాహనాలను తీసుకొని వెళ్ళ వచ్చని తెలిపారు. మరి ఏదైనా సమాచారం కావాలంటే రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి.శైలేందర్ 8712657912 సంప్రదించాలని సూచించారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఫేస్బుక్ మెదక్ డిస్ట్రిక్ట్ పోలీస్ మరియు ఎస్పీమీదకట్విట్టర్ లో వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరచడం జరిగింది. అలాగే అట్టి వాహనాలకు సబంధించిన పూర్తి వివరాలు ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉంటాయని వివరాలకు సంప్రదించవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని వాహనాల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.పి సూచించారు లేనిచో అట్టి వాహనాలను 6 నెలల తర్వాత ఉన్న క్రైమ్ప్రాపర్టీ క్రింద పరిగణించి ఎవరికి సంబంధంలేని వాహనాలుగా ధ్రువీకరించి జిల్లా నోడల్ కమిటీ ద్వారా వేలం వేయడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

**పశుసంవర్ధక శాఖ మెదక్ జిల్లా ఇంచార్జ్ అధికారి డాక్టర్ వెంకటయ్య..**



**పాపన్నపేట,ఏప్రిల్,22,** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి జిల్లా అధికారి వెంకటయ్య సూచిం చారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని గాజులగూడెం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి ఇప్పించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ఏప్రిల్ 15వ తేదీ నుండి మే 14 వరకు ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడుపాక ప్రాథమిక పశు వైద్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బంది అడివప్ప గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో..
# అమ్మాయిల హవా



**పాపన్నపేట,ఏప్రిల్,22** రాష్ట్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు ప్రతిభ చాటారు.ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో 178 మంది పరీక్ష వ్రాయగా 129 మంది విద్యార్థులు ఉత్రిర్ణులయారు. ఇందులో జంగం తేజస్విని బైపీసీ 945 మార్కులు,కృష్ణవేణి 943 మార్కులతో టాపర్ గా నిలిచారు .ప్రథమ సంవత్సరంలో 169 మంది పరీక్ష వ్రాయగా 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సీఈసీ విభాగంలో జ్యోతి 388 మార్కులు,ఎంపీసీలో సకిరా 381,బైపీసీలో సుజాత 381మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు అభినందించారు.

## సిఐని బెదిరించిన బోరుగడ్డ అనిల్ కేసు

**విచారణను 30కి వాయిదా వేసిన అనంత కోర్టు**

**అనంతపురం,ఏప్రిల్22:** సీఐని బెదిరించారన్న కేసులో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లా జైలులోనే ఉంచాలని మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. చర్చి భూమికి సంబంధించిన కేసులో అప్పటి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మురళీ కృష్ణను బెదిరించారనే ఆరోపణతో బోరుగడ్డ అనిల్‌పై గతంలో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మంగళవారం వాయిదా ఉండటంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంటున్న అనిల్‌ని పోలీసులు పీటీ వారెంట్‌పై అనంతపురం తీసుకొచ్చారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన మొబైల్ కోర్టు న్యాయమూర్తి.. విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. తదుపరి వాయిదా దగ్గర్లోనే ఉండటంతో రాజమహేంద్రవరం జైలుకు కాకుండా అనంతపురం జిల్లా జైలులోనే అనిల్‌ను ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# పాపన్నపేటలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సేవా సంక్షేమంతో..ముందుకు వెళ్తాం - మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**





**పాపన్నపేట,ఏప్రిల్,22** :సేవా సంక్షేమ కార్యక్ర మాలతో మెదక్ నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.మంగళ వారం పాపన్నపేట మండల పరిధి లోని ఎల్లాపూర్,శానాయి పల్లి,లక్ష్మీనగర్, పాపన్నపే ట,ఎన్కే పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేండ్లు మాయ మాటలు చెప్పి ఏడుపాయ లను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గతంలో ఒక్కసారైనా ఏడుపాయల ఆలయానికి నాటి ముఖ్యమంత్రి రాలేదన్నారు.కానీ మేము ఎన్నికలకు ముందు ఒకలాగా ఎన్నికల తర్వాత మరో విధంగా కాకుండా ఒకే రకం గా ఉంటామన్నారు.అందుకే ఏడుపాయల ముఖ్యమంత్రిని తీసుకువచ్చామని గుర్తు చేశారు.మెదక్ చర్చి,పాపన్నపేట ను అభివృద్ధి చేస్తామన్నారు.ఈసందర్బంగా వ్యవసాయ విస్తరణ అధికారులు అబిలాష్,జనార్దన్,రజిత,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్,మాజీ జడ్పీటీసీ మల్లప్ప,నాయకులు త్యార్ల రమేష్ గుప్త,గునిశెట్టి మల్లేశం,నరేందర్ గౌడ్, సుంకరు శివయ్య, అబేద్,లక్ష్మణ్,సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా శంకరంపేట్ మండలం ఏప్రిల్ 22** భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టం అని జిల్లా కలెక్టర్, రాహుల్ రాజ్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మంగళవారం శంకరంపేట ఏ మండల కేంద్రంలో రైతువేదిక లో లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఆర్డిఓ రమాదేవి, మండల ప్రత్యేక అధికారి ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విటల్ రెడ్డి, సంబంధిత రైతులుతో కలిసి కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలనతో , కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సందేశం రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, జీపిఓ గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మ్యాకల నర్సింగ్ రావుకు అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మెదక్ జిల్లా నార్సింగ్ మండలం ఏప్రిల్ 22** ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మెదక్ జిల్లా నార్సింగి మండలానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మ్యాకల నర్సింగ్ రావును మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన సందర్భంగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసం నందిని నగర్ లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులతో కలిశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ బిఆర్ఎస్ కార్యకర్తల పైన చేస్తున్న అరాచకాలను వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎవరికి అదిరేది, బెదిరేది లేదని, ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ వెన్నంటూ ఉంటామని భరోసా ఇచ్చారు.మెదక్ జిల్లా, రామాయంపేట పోలీసులుచట్ట విరుద్ధంగా అరెస్ట్ చేసి, ఎమ్మెల్యే కు వీడియో కాల్ చేసి మరీ చిత్రహింసలు పెట్టిన పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతూ అన్యాయంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఎంతటి వారైనా సరే వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ .. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి లెక్క తేలుద్దామని నాయకులకు ధైర్యం చెప్పారు. పోలీసులు సైతం ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని హితవు పలికారు. రాబోయేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆదరభిమానాలు కోల్పోయిందని అన్నారు.వారితో నర్సింగ్ మండలం తాజా మాజీ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్,శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,శేరిపల్లి మాజీ ఎంపీటీసీ స్వామి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్కె శ్రీనివాస్, నాయకులు లింగ రెడ్డి, ప్రభు రెడ్డి, ఉమామహేశ్వర్ సుభాష్, అహ్మద్, యాదగిరి ఎల్లం, కాసపురం కిరణ్ తదితరులు ఉన్నారు.

**మంగళవారంరోజు వక్ఫ్ బోర్డు చట్టం సవరణ జన జాగరణ అభియాన్ లో భాగంగా బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతన కార్యాల నిర్వహించడం జరిగింది.**



**మెదక్ ఏప్రిల్ 22** వక్ఫ్ చట్టాలపై అందరికీ అవగాహన కల్పిస్తూ పేద ముస్లింలకు ఈ చట్టంలో మార్పులు ఫలాలు అందాలని మోడీ ఈ చట్టం తీసుకురావడం జరిగింది కొంతమంది వ్యక్తులు ఈ చట్టంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కావున ప్రతి బూతులో గ్రామంలో అందరికీ ఈ విషయాన్ని వివరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మీసాల చంద్రయ్య పాల్గొన్నవారు మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాగి రాములు,కొండల రావుజిల్లా ప్రధాన కార్యదర్శులు
చిన్మయి శ్రీనివాసు, ఎం ఎల్ ఎన్ రెడ్డి జిల్లా మోర్చా అధ్యక్షులు ఓబిసి మోర్చా గడ్డం కాశీనాథ్ కిసాన్ మోర్చా బైండ్ల సత్యనారాయణ యువ మోర్చా సతీష్ పటేల్ చింతల శేఖర్ శ్రీనివాస్ గౌడ్ రమేష్ గౌడ్ ముక్క సుధాకర్ సుభాష్ చంద్ర గౌడ్ బెండవీన నాయిని ప్రసాద్ పోగుల రాజు కల్కి నాగరాజ్ శ్రీను రంజిత్ రెడ్డి నల్లల విజయ్ శివ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్లు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్..



**చేగుంట,ఏప్రిల్,22,** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన 8 లక్షల కిష్టాపూర్ 10 లక్షలు రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగాచేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అద్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కన్యరం కౌంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, సంతోష్ యాదవ్, బోనాల గ్రామ అద్యక్షులు రమేష్ తదిరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**మెదక్ ఏప్రిల్ 22**
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.
గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.
వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించారని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదని, ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## స్టూడెంట్స్ ని తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్ శ్రీలీల



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మొన్నటి వరకుథియేటర్ వివాదంలో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరో వివాదం ఆయన్ని వెంటాడుతుంది.పలు ఎడ్యుకేషన్ సంస్థలను ప్రమోట్ చేసే విషయంలో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు స్టూడెంట్స్ యూనియన్స్. బన్నీతోపాటు హీరోయిన్ శ్రీలీలపై కూడా కేసులకు వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్, శ్రీలీల పై డీజీపీకి ఫిర్యాదు..కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ విద్యార్థులను, పేరెంట్స్ ని తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్, శ్రీలీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేశారు. అంతేకాదు ఈ క్రమంలో ప్రముఖ విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలేజీలను తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్, శ్రీలీలఅల్లు అర్జున్, శ్రీలీల కొన్ని విద్యాసంస్థలను సమర్థించి విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నారని, శ్రీ చైతన్యలో విద్యార్థులు తప్ప మరెవరూ మంచి ర్యాంకులు పొందరని, వారు మాత్రమే మంచి విద్యని అందిస్తున్నారని వారు చెబుతున్నారని,అలాంటి వారిని నమ్మి స్టూడెంట్స్ లక్షల ఫీజులు చెల్లించి ఆయా విద్యా సంస్థల్లో చేరితే చాలా ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్స్ లో అనేక సమస్యలను ఫేస్ చేస్తున్నారని ఆరోపించారు. కాసుల కోసం సెలబ్రిటీలు విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నారు ఆరోపిస్తున్నారు.

## కియారా అద్వానీ ప్లేస్ లోకి కృతి సనన్ భారీ బడ్జెట్ చిత్రంలో ఛాన్స్



బాలీవుడ్ నటి కృతి సనన్, ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డాన్ 3'లో రణ్‌వీర్ సింగ్‌తో కలిసి నటించనున్నట్లు సమాచారం. కియారా అద్వానీ గర్భం, వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమా నుండి తప్పుకోవడంతో, కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా, షారుఖ్ ఖాన్ నటన అద్భుతంగా ఉండగా, కృతి సనన్ కొత్తగా ఏమి చేస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.దర్శకుడు ఫర్హాన్ అక్తర్ దశాబ్దం తర్వాత 'డాన్' ఫ్రాంచైజీకి తిరిగి వస్తున్నారు. కొత్త నటీనటులు, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమాను తీర్చిదిద్దాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చిత్రం ఎక్కువగా యూరప్‌లో చిత్రీకరించనున్నట్లు, అంతర్జాతీయ స్టంట్ బృందం యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. స్క్రిప్ట్ పూర్తయింది, ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2025 అక్టోబర్ లేదా నవంబర్‌లో చిత్రీకరణ ప్రారంభం కానుంది. కృతి ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల నుండి మిశ్రమ స్పందన వచ్చింది. ఈ పాత్రకు తగిన తెర ఉనికి, నటనా ప్రతిభ ఆమెకు ఉన్నాయని చాలా మంది నమ్ముతున్నారు. 'డాన్' సినిమాలో ఆమె ఎలా సరిపోతుందోనని మరికొందరు ఆసక్తిగా ఉన్నారు. సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొంతమంది అభిమానులు ఆమె నటనను మునుపటి చిత్రాలలో రోమా పాత్రలో ప్రియాంక చోప్రా నటనతో పోలుస్తున్నారు.'డాన్ 3'లో నటించడానికి ముందు, కృతి సనన్ ఆనంద్ ఎల్ రాయ్ 'తేరే ఇష్క్ మే' మరియు దినేష్ విజాన్ 'కాక్‌టెయిల్ 2' సినిమాలను పూర్తి చేయనుంది. 'నై నవేలి' అనే హారర్ థ్రిల్లర్‌లో కూడా ఆమె నటించే అవకాశం ఉంది. ఈ సినిమా 2026లో విడుదల కానుంది. 'డాన్ 3' బాలీవుడ్‌లో అతిపెద్ద ప్రాజెక్ట్‌లలో ఒకటి కానుంది. ఈ సినిమాలో కృతి పాత్ర ఆమె కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలుస్తుంది.

## అప్పటి చిరంజీవి ఫార్ములానే ఇప్పుడు అల్లు అర్జున్ ఫాలో అవుతున్నాడా ప్రియదర్శి ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రియదర్శి మెయిన్ లీడ్ సారంగపాణి జాతకం మూవీ రూపొందింది. వెన్నెల కిశోర్, వైవా హర్ష కీలక పాత్రలు పోషించారు. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించారు. ఈ శుక్రవారం(ఏప్రిల్ 25)న విడుదల కానుంది.ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొన్న ప్రియదర్శి మాట్లాడుతూ జాతకాలపై ఓపెన్ అయ్యారు. సారంగపాణి జాతకం చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు.
మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం అని తెలిపారు. జాతకాలు నమ్మాలి అని కానీ నమ్మకూడదు అని కానీ మేం చెప్పం. కానీ ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపిస్తాం. ఏ సైడ్ తీసుకుని మాత్రం కథను చెప్పలేదు. ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది.ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను అని అన్నారు. ఇంద్రగంటి, శివలెంక కృష్ణ ప్రసాద్ ప్యాషన్ ఉన్న మేకర్స్ అని తెలిపారు. చిరంజీవి, రజనీ కాంత్ చేసిందే బన్నీ చేస్తున్నారు..మన ఇండస్ట్రీలో యాక్షన్ హీరోలున్నారు. మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రాలకు మంచి కలెక్షన్స్ కూడా వస్తుంటాయి. కానీ నాని 'దసరా' చేశారు. ఆ వెంటనే 'హాయ్ నాన్న' అని కూడా చేశారు. అవి రెండు హిట్లే అయ్యాయి. ఒకప్పుడు చిరంజీవి, రజినీకాంత్ , బాలకృష్ణ అదే ఫార్మాట్‌ను అనుస రించారు. అన్ని రకాల చిత్రాలను చేసి మెప్పించారు.నేను కూడా అలానే చేయాలని అనుకుంటున్నాను. ప్రస్తుతం జనాలు కంటెంట్ ఉన్న చిత్రాల్నే ఎంకరేజ్ చేస్తు న్నారు. కామెన్ మెన్ కథల్నే జనాలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. లక్కీ భాస్కర్, పుష్ప వంటి చిత్రాల్లో కామన్ మెన్ హీరోగా మారుతాడు. అప్పట్లో చిరంజీవి గారు కూడా అదే ఫార్మాట్‌లో చాలా చిత్రాలు చేసి అందరినీ మెప్పించారు. కొత్త ప్రాజెక్ట్ ల గురించి ప్రియదర్శి..ఏషియన్ సినిమాస్‌లో ' ప్రేమంటే' అనే సినిమాను కొత్త దర్శకుడితో చేస్తున్నాను. గీతా ఆర్ట్స్‌లో బన్నీ వాస్ గారి నిర్మాణంలో 'మిత్రమండలి' అనే మరో ప్రాజెక్టుని చేస్తున్నాను. ఇంకా కొన్ని కథలు వింటున్నాను. బలమైన పాత్రలుండే సినిమాల్ని ఎక్కువగా చేయాలని అనుకుంటున్నాను.

## ఆమిర్ ఖాన్ హీరోగా 7 భారీ డిజాస్టర్లు, లాల్ సింగ్ చద్దా నుంచి దగ్స్ ఆఫ్ హిందుస్తాన్ వరకు



1994లో ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్ హీరోలు గా వచ్చిన 'అందాజ్ అప్నా అప్నా' సినిమా సూపర్ ఫ్లాప్ అయ్యింది. ఇద్దరు హీరోలు ఉన్నా ఏమాత్రం బాక్సాఫీస్ ను ప్రభావింతం చేయలేకపో యింది. 1995లో వచ్చిన ఆమిర్ ఖాన్ 'అకేలే హమ్ అకేలే తుమ్' కూడా ఫ్లాప్ అయ్యింది. 6 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 3 కోట్లు మాత్రమే వసూలు చేసింది.1995లో వచ్చిన 'బాజీ' బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ అయ్యింది. ఈసినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. 2000లో వచ్చిన 'మేళా' సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. అమీర్ ఖాన్, ట్వింకిల్ ఖన్నా, ఫైసల్ ఖాన్ ప్రధాన పాత్రలు పోషించారు. మేళా 7 జనవరి 2000న విడుదలైంది. 16 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈమూవీ 15.04 కోట్లు వసూలు చేసింది.2005లో వచ్చిన 'మంగల్ పాండే: ది రైజింగ్' కూడా ఫ్లాప్. 40 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 27 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాని అది నిరాశే అయ్యింది. 2018లో వచ్చిన 'థగ్స్ ఆఫ్ హిందూస్థాన్' ఘోరంగా ఫ్లాప్ అయ్యింది. 310 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 150 కోట్లు వసూలు చేసింది. టాలీవుడ్ నుంచి బాహుబలి సినిమాలు హిట్ అయిన తరువాత బాలీవుడ్ పోటీగా తీసిన చిత్రం ఇది. 2022లో వచ్చిన ఆమిర్ ఖాన్ 'లాల్ సింగ్ చడ్డా' 180 కోట్ల బడ్జెట్ తో తీసి 129 కోట్లు వసూలు చేసింది. ఈసినిమాలో టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య కూడా నటించారు.

## అతనితో పెళ్లా.. బిగ్ బాంబ్ పేల్చిన తమన్నా




హీరోయిన్ తమన్నా ప్రస్తుతం గాఢమైన ప్రేమలో ఉన్న విషయం అందరికి తెలిసిందే. తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉంది. వీరిద్దరూ చాలా రోజుల నుంచి డేటింగ్‌లో ఉన్నారు. వీరిద్దరి వ్యవహారం గురించి బాలీవుడ్ మీడియాలో చాలా కథనాలు వెలువడ్డాయి.రిలేషన్ గురించి వీరిని ప్రశ్నించగా..అలాంటిది ఏమీ లేదని..తామిద్దరం కేవలం స్నేహితులమే అంటూ మొదట్లో కలరింగ్ ఇచ్చారు. విజయ్ వర్మ కుటుంబంలో జరిగిన ఓ ఫంక్షన్‌లో తమన్నా తళుక్కున మెరిసింది. ఆ తర్వాత ఇద్దరు కలిసి విదేశాలకు వెళ్లారు.దీంతో విజయ్ వర్మతో తమన్నా ప్రేమలో ఉందని అందరికి అర్థం అయింది. ఇదే సమయంలో తమ బంధంపై ఈ జంట గతేడాది చివర్లో ఓ క్లారిటీ ఇచ్చారు. తమ మధ్య ఉన్న ప్రేమను బయటపెట్టారు. మేమిద్దరం ప్రేమించుకుంటున్నామని..త్వరలోనే పెళ్లికి చేసుకోబోతున్నామంటూ ఈ జంట ప్రకటించింది. ఇక పెళ్లే అనుకున్న తరుణంలో తమన్నా చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఓ ఈవెంట్‌లో పాల్గొన్న తమన్నా పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారో చెబుతారా అని మీడియా వేసిన ప్రశ్నకు ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా లవర్ విజయ్ వర్మతో పెళ్లి పీటలు ఎక్కుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో, ఇప్పట్లో ఆ ఆలోచనే లేదని చెప్పి షాకిచ్చింది. ఇక ఇదే సమయంలో తమన్నా చేసిన కామెంట్స్ మరెన్ని అనుమానాలకు తెర తీసింది.సరిగ్గా ఇదే సమయంలో తమన్నా సోషల్ మీడియాలో ప్రియుడి ఫొటోలను తొలగించింది. గతంలో ఇద్దరు కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు డిలీట్ చేసింది తమన్నా. అయితే వీరిద్దరు విడిపోయి చాలాకాలం అయిందని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రసారం చేస్తున్నాయి. తమన్నా, విజయ్ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతోనే వీరు విడిపోయినట్టు తెలుస్తోంది. దీంతో తమన్నా ఖాతాలో మరో బ్రేకప్ స్టోరీ చేరినట్టు అయింది. గతంలో పలుమార్లు ప్రేమాయణం సాగించిన తమన్నా,

## మహేష్ బాబు, నాగార్జునతో భారీ మల్టీ స్టారర్ ప్లాన్ చేసిన స్టార్ డైరెక్టర్, ఎందుకు వర్కౌట్ అవ్వలేదు



సూపర్ స్టార్ మహేష్ బాబు పాన్ వరల్డ్ ఇమేజ్ కు చాలా దగ్గరలో ఉన్నాడు. కింగ్ నాగార్జున గ్లామర్ ఫిట్ నెస్ విషయంలో ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీ ఇస్తూ ఉన్నారు. ఈ ఇద్దరు హీరోలు ఎవరికి వారు టాలీవుడ్ పై ఏదో ఒక రకంగా గట్టి ప్రభావం చూపించిన హీరోలే. అంతే కాదు ఇద్దరు గతంలో మల్టీ స్టారర్ మూవీస్ చేసి హిట్ కొట్టినవారే.సోలో హీరోలుగా టాలీవుడ్ ను ఏలిని వీరిద్దరు కలిసి ఒక సినిమాలో కనిపిస్తే చూడాలని ప్రతీ అభిమానికి ఉంటుంది. అంతే కాదు నాగార్జున, మహేష్ బాబు కాంబినేషన్ లో ఓ మల్టీ స్టారర్ మూవీ కూడా ప్లాన్ చేశారట. కాని అది సెట్స్ వరకూ రాలేదు. కారణం ఏంటి? వీరిద్దరితో మల్టీ స్టార మూవీ ప్లాన్ చేసిందిఎవరో కాదు డైరెక్టర్ కృష్ణ వంశీ. అవును ఫ్యామిలీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కృష్ణ వంశీ చేసిని సినిమాలన్నీ అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. నాగార్జున , మహేష్ బాబులతో కూడా విడివిడిగా హిట్ సినిమాలు చేశాడు కృష్ణ వంశీ. కింగ్ నాగార్జునతో ఆయన చేసిన నిన్నే పెళ్లాడత ఎంత హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు ఫ్యామిలీ ఆడియన్స్ కు ఇటు యూత్ ను కూడా ఆకట్టుకుంది ఆ మూవీ. ఇక మహేష్ బాబుతో మురారి సినిమా ను డైరెక్ట్ చేశాడు కృష్ణ వంశీ. ఈసినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. ఈ ఇద్దరు హీరోలతో హిట్ సినిమాలు చేసిన కృష్ణ వంశీ.. మల్టీ స్టారర్ కూడా ప్లాన్ చేశాడట. ఇద్దరికి కథ కూడా వినిపించాడట. కాని ఎందుకో ఇద్దరు హీరోలు ఈ సినిమా విషయంలో ఇంట్రెస్ట్ చూపించకపోవడంతో వంశీ కూడా వెనక్కి తగ్గినట్టు తెలుస్తోంది. ఇక కింగ్ నాగార్జున గతంలో మల్టీ స్టారర్స్ చేశాడు. కార్తి కాంబోలో ఊపిరి, నాని కాంబినేషన్ లో దేవదాస్ లాంటి సినిమాలు చేశాడు నాగ్. ప్రస్తుతం సోలో హీరోగా సక్సెస్ సాధించలేకపతున్నాడు నాగ్. గ్లామర్, ఫిట్ నెస్ వీషయంలో మాత్రం కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నాడు. ఇక హీరోయిజం ఉన్న క్యారెక్టర్ రోల్స్ వైపు అడుగులు వేస్తున్నాడు నాగార్జున, ప్రస్తుతం రజనీకాంత్ కాంత్ కూలీ సినిమాలో నటిస్తున్నాడు. అంతే కాదు బిగ్ బాస్ తెలుగు హోస్ట్ గా గత ఆరు సీజన్లు సక్సెస్ ఫుల్ గా రన్ చేశాడు. రాబోయే సీజన్ కూడా నాగార్జుననే చేయబోతున్నట్టు తెలుస్తోంది.
ఇక సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా మల్టీ స్టారర్ మూవీస్ చేశాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో వెంకటేష్ కాంబినేషన్ లో హిట్ కొట్టాడు. ఆతరువాత ఆయన మల్టీ స్టారర్ మూవీ చేయలేదు. ప్రస్తుతం రాజమౌళి మూవీతో బిజీగా ఉన్నాడు. 1000 కోట్ల భారీ బడ్జెట్ తో ఈసినిమా తెరకెక్కుతోంది. అమెజాన్ అడ్వెంచర్ మూవీగా రాబోతోంది ఈసినిమా. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈసినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది.

## తల్లి, కొడుకులు కాస్తా భార్యాభర్తలయ్యారుగా



చిత్ర పరిశ్రమలో హీరోలు, హీరోయిన్ల మధ్య ప్రేమ చిగురించడం కొత్తేమీ కాదు. కలిసి పనిచేసే సందర్భంలో స్నేహం పెరగడం.. ఆ తర్వాత ప్రేమలో పడటం.. చివరకు అది పెళ్లి వరకు వెళ్లడం తరచూ జరిగే విషయం. బాలీవుడ్ నుంచీ టాలీవుడ్ వరకు ఎన్నో ప్రేమకథలు, ప్రేమవివాహాలు మనం చూసాం. ప్రముఖులు అయిన సైఫ్ అలీ ఖాన్ - కరీనా కపూర్, అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యా రాయ్, రణవీర్ సింగ్-దీపికా పదుకొణె, రణ్ బీర్ కపూర్ - అలియా భట్, విక్కీ కౌశల్ - కత్రీనా కైఫ్.. మహేష్ బాబు - నమ్రతా ఇలా ఎన్నో జంటలు ఉన్నాయి.అంతే కాకుండా ప్రేమ పెళ్లిళ్లు ఈ మధ్య వరుసగా విడాకుల బాట పట్టడం కూడా చూస్తున్నాం. కానీ కొన్ని ప్రేమకథలు మాత్రం ఎంతో ఆశ్చర్యంగా ఉంటాయి. ఈ తరహా లవ్ స్టోరీ లలో ప్రముఖ నటి కిష్వర్ మర్చంట్ అలానే నటుడు సుయాష్ రాయ్‌లది. ఈ జంట ఓ టీవి సీరియల్‌లో తల్లి-కొడుకు పాత్రల్లో నటించగా.. ఆ తర్వాత వారి పరిచయం ప్రేమగా మారి, చివరికి భార్యాభర్తలుగా మారారు.
2010లో ప్రారంభమైన 'ప్యార్ కీ యే ఒక కహానీ' అనే సీరియల్‌లో కిష్వర్ తల్లి పాత్రను పోషించగా.. సుయాష్ ఆమె కొడుకుగా నటించాడు. తెరపై తల్లి కొడుకులుగా కనిపించిన ఈ జంట నిజ జీవితంలో మాత్రం భార్య భర్తలు అయ్యారు. వీరిద్దరూ ప్రేమలో పడిన తర్వాత కిష్వర్ తనకంటే ఎనిమిదేళ్ళు చిన్నవాడు కావడంతో.. మొదట సుయాష్ కుటుంబం ఈ పెళ్లికి ఒప్పుకోలేదు. కాబోయే కోడలు పెద్దదని వ్యతిరేకత వ్యక్తం చేశారు. కానీ ప్రేమకు ఏది అడ్డు కాదని నిరూపిస్తూ తల్లిదండ్రులను ఒప్పించి.. 2016లో ఇద్దరూ అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు.అయితే వారి పెళ్లి తర్వాత కూడా ఈ జంట ట్రోలింగ్ కి గురైంది. వారి మధ్య వయస్సును ఉద్దేశించి కొంతమంది సోషల్ మీడియాల్లో విమర్శలు చేశారు. కానీ ఆ కామెంట్స్ ని ఏ మాత్రం పట్టించుకోకుండా వారిద్దరూ అన్యోన్యంగా తమ దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్నారు. 2021లో వీరిద్దరికీ ఒక కుమారుడు జన్మించాడు.
మరోవైపు కిష్వర్ మర్చంట్ మాత్రం టీవీ రంగంలో తనదైన స్థానం సంపాదించుకుంది. ప్యార్ కీ యే ఒక కహానీ, ఏక్ హసీనా థీ, ఇత్నా కరో నా ముఝే ప్యార్ వంటి హిట్ సీరియల్స్‌తో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

## ప్రశాంత్ నీల్‌తో సినిమా కోసం ఎన్టీఆర్ ఎన్ని కిలోలు తగ్గారో తెలుసా



సినిమా కోసం సినిమాలో పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారు మన హీరోలు. టాలీవుడ్ లో సీనియర్ హీరోలు నుంచి కుర్రహీరోలు వరకు సినిమాలో వారి పాత్ర కోసం బరువు పెరగడం, తగ్గడం సిక్స్ ప్యాక్ లు చేయడం వంటివి చేస్తూనే ఉంటున్నారు. గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా ఈ కోవలోకే వస్తారు. ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.గతంలోనూ..ఎన్టీఆర్ సినీ కెరీర్ మొదట్లో లావుగా ఉండేవారు. రాఖీ సినిమాలో బాగా లావుగా కనిపిస్తారు. ఆ తర్వాత ఎస్ఎస్ రాజమౌళితో చేసిన యమదొంగ కోసం సన్నగా మారారు. ఇక అప్పటి నుంచి బాడీని మెయింటైన్ చేస్తూ అలరిస్తూ వస్తున్నారు. ఇక టెంపర్, అరవింద సమేత వీర రాఘవ చిత్రాల్లో తారక్ సిక్స్ ప్యాక్ లో కనిపించాడు. రీసెంట్ గా వచ్చి బ్లాక్ వస్తార హిట్ కొట్టిన దేవరా సినిమాలో సైతం తండ్రి పాత్ర కోసం కొంచెం లావుగా, కొడుకు పాత్ర కోసం కొంచెం సన్నగా కనిపించారు.ఈ సినిమాలో ఎన్టీఆర్ చూడడానికి కొంచెం లావుగా కనిపిస్తాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861